# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:13 సంచిక:155 మంగళవారం అక్టోబర్ 22, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana




లోపలి పేజీలో

## సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఏపీని ఆదుకోండి

పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ మహేష్ కుమార్

# ఏది చట్టం.. ఏది న్యాయం..?




(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

చట్టం అనేది పాలక అధికారం ద్వారా ఏర్పాటు చేయబడిన నియమాలు, నిబంధనల సమూహము. చట్టం యొక్క ఉద్దేశం క్రమాన్ని నిర్వహించడం, న్యాయాన్ని నిర్ధారించడం , వ్యక్తిగత హక్కులను పరిరక్షించడం, మొత్తం సమాజ సంక్షేమాన్ని ప్రోత్సహించడం. సమాజంలోని సభ్యులు సాధారణంగా వారు ఎంచుకున్న అన్ని చట్టపరమైన విషయాలలో గణనీయమైన స్వేచ్ఛను కలిగి ఉంటారు.

చట్టాలను ఉల్లం ఘించడం లేదా అతిక్రమించడమనేది చట్టవిరుద్ధం. న్యాయవాది చట్టపరమైన నియమాలను అధ్యయనం చేసే, వాదించే ఒక వృతినిపుణుడు.నిర్దిష్ట అధికార పరిధిలో నివసించే వ్యక్తులు ఆ అధికార పరిధి యొక్క పాలక అధికారం ద్వారా స్థాపించబడిన చట్టాలను పాటిం చాల్సిన నైతిక, చట్టపరమైన బాధ్యతను కలిగి ఉంటారు. ప్రభుత్వం, దాని సంస్థలపై విశ్వాసాన్ని పెంపొందించడానికి, అలాగే చట్టబద్ధమైన పాలనను సమర్థించడం, న్యాయం న్యాయంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడుతుందని నిర్ధారించడానికి చట్టానికి విధేయత ముఖ్యం. పౌరులు చట్టానికి లోబడి ఉన్న ప్పుడు, వారు హాని లేదా అన్యాయానికి భయపడకుం డా ప్రజలు జీవించగలిగే, పని చేసే స్థిరమైన, ఊహా జనిత వాతావరణానికి దోహదం చేస్తారు.

చట్టాలను అనుసరించిన ప్పుడు, ప్రజలు ఏమి ఆశించాలో తెలుసుకుంటారు, తదనుగుణంగా ప్లాన్ చేసుకోవచ్చు. ఈ ఊహాజనిత భద్రత యొక్క భావాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది, ఎక్కువ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అనుమతిస్తుంది. పురాతన సమాజాలలో, నాయకులు ప్రజలు ఎలా జీవిం చాలి, వారు ఎలా పనులు చేయాలి, వ్యాపారం ఎలా చేయాలి, ఒకరినొకరు ఎలా ప్రవర్తించాలి అనే నిబంధనలను రూపొం దించే చట్టాలను వ్రాసారు.

**చట్టాలు చుట్టాలు కావే ఎవరికి..?**

**చట్టం చుట్ట మైతే చావు బ్రతుకులు తప్పవు...**

**చట్టపరిది అంటే ఎంత వరకు..**

**ఇతరులకు ఏది జరిగినా ఓకే..**

**తమకే మన్నా అయితే చట్టం కావాలి..**

**ఇదేనా ఇక్కడి వీరి చట్టం**

చరిత్రలో చాలాసార్లు, చట్టాలు తప్పుగా ఉండి ప్రజల ఆమోదం పొందలేక సంఘర్షణకు దారితీశాయి, సమాజానికి నష్టం కలిగించే విధంగా కొంద రికి ప్రయో జనం

మిగతా 2లో

# ఓ గాయని విషాధ గాధ



కృష్ణ సింధు, ప్రజాభూమి ప్రతినిధి
కల్చరల్&క్రైమ్

సమాజంలో ఒక స్త్రీని నిందించే అంత సులు వుగా మానవ మృగాలపై మాట్లాడేందుకు కూడా ముందుకు రాని విధానంలో బ్రతుకుతున్నామని ఆలో చన చేస్తే హృదయం బరువెక్కి పో తుంది. అలనాటి నుండి నేటికీ "ఆడదే అన్నిటికీ ఆధారం", ప్రతి మగాడి విజయం వెనక ఆడది ఉంటుందని చెప్పుకోవడానికి బాగా పనికి వచ్చే స్త్రీ, ఏదైనా పొరపాటు జరిగితే ఆ స్త్రీని నిందించడానికి కూడా వెనుకాడడం లేదంటే ఈ సమాజం ఎటు పోతుందన్న ప్రశ్న స్త్రీ జాతిలో ఇప్పటికీ మెలుగుతూనే ఉంది. రోజు రోజుకి జరుగుతున్న సంఘటనలు చూస్తే మానవ మృగాల చేతిలో ఎందరో మానవతులు తనువు చాలిస్తున్న అవి తాటికాయ అంత అక్షరాలతో రాసుకోవడానికి పనికొస్తున్నాయే తప్ప, దీర్ఘకాలికంగా మానవతికి మానవ మృగాల నుండి రక్షణ లేదన్నది నిత్య సత్యం. ఏ రంగంలో చూసినా మానవతులపై మారణ హోమాలు జరుగుతూనే ఉన్నాయి. మానవ మృగాలు మాత్రం మురిసిపోతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేసే నాధుడు ఎవరా అని ఆలోచన చేస్తున్నారు.

ఇక్కడ ప్రధానంగా ఒక విషయం గురించి చెప్పదలుచుకుంటే- అందమైన లోకాన్ని ఊహించుకొని తన గాత్రంతో గానాన్ని వినిపించి గాయక లోకంలో తాను కూడా ఒక గడుసరి అని అనిపించుకోవాలని అడుగులు వేసింది ఓ గాయని. బెజవాడ కళా రంగం అంటే దేశ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. అంతటి గుర్తింపు పొందిన కళా రంగంలో తనకు కూడా ఒక గుర్తింపు తెచ్చుకోవాలని అటువైపు పయనిస్తున్న నేపథ్యంలో కొత్తగా వచ్చిన ఒక గాయకుడి గానం, ఈ గాయని మనస్సును మైమరపింప చేసింది. అయితే గాయని గాయకుడిలోని గానాన్ని మాత్రమే చూస్తే, ఆ గాయకుడి జీవిత గాధలో అనేక చిత్ర విచిత్ర గాథలు ఉన్నప్పటికీ వాటిని మసిపూసి మారేడు కాయ చేసి మరో గాయని సహకారంతో, అందుకు పైన సోదరీ భావం, లోన ఇంకొక భావంతో ఉంటూ, ఇంకొక గానానికి తన గానంతో కలుపుకొనుటకు చక్కటి ప్రణాళికలు వేసుకున్నాడు. తన అదృష్టమో, దురదృష్టమో లేక విపరీత కాలే వినాసబుద్ధి అని ఏదైనా అయి ఉండొచ్చు లేక కామం, మోహం, వ్యామోహం ఇలా ఎన్ని రకాలుగా అర్థాలు తీసుకున్నా, ఒక చక్కటి కుటుంబాన్ని వదిలి గాయని ఈ గాయకుడి గానం ఆ గానం వెనుక ఉన్న విపరీత బుద్ధుల్లో నుంచి వచ్చిన అందమైన మాటలు, చేష్టలు, పొగడ్తలు అన్నింటికీ ఈ గాయని ఆకర్షితురాలైంది. ఆలోచన చేసేలోపే అన్ని అవధులు దాటిపోయాయి. అనాలోచిత నిర్ణయాలతో తప్పు గాయకుడిదా లేక గాయనిదా అన్నది పక్కన పెడితే, కళా రంగంలో ఈ గాయకుడికి గాయనికి ఒక పవిత్ర బంధాన్ని ఏర్పాటు చేసేలా పరిస్థితిలు దాపరించాయి. ప్రేమ అనే మడుగులోకి దిగిన గాయని గాయకుడి ప్రయాణంలో, అతడు చేసిన గత గాధలన్నీ గాయనికి ఒక్కొక్కటిగా తెలుస్తూ వచ్చాయి.

మిగతా 2లో

**-వీళ్ళు మనుషులా, మానవ మృగాలా?!**
**-గాయకుడైతే, గాయాలు ఎన్నో చేయొచ్చా?!**
**-ఆ గాయకుడు వెనుక ఉన్న నీచ గాధ ఏమిటో తెలుసా?!**
**-గాయకుడు చేసిన తప్పిదానికి గాయని బలి కావాలా?!**
**-ఇంకా ఎంత కాలం ఆ గాయని ఆ గాయాన్ని భరించాలి?!**
**-రెండు చేతులు కలిస్తే కదా శబ్దం వచ్చేది...?**
**-ఇందులో తప్పు గాయకుడిదా, గాయనిదా?!**
**-గాయకుడు మరణించినంత మాత్రాన అతని నీచ గాధలు మర్చిపోవాలా?!**
**-మరణమే అన్నిటికీ చివరి మార్గమా?!**
**-మరణిస్తే మర్మాలు మాసిపోతాయా?!**
**-ఇలా మాసిపోతే తప్పలు చేసి తనువు చాలిస్తే సరిపోతుందంటే...?**
**-ఇంకెంత మంది తల్లులు తనువులు చాలించాలి?!**
**-ఇదే నా సమాజం?! ......**
**-ఓ మానవతి మరుపు చేసుకో మరొక్కసారి!**

## గత అయిదేళ్లలో రాష్ట్రంలో నీటిశుద్ధి ఫిల్టర్ బెడ్లను మార్చిన పాపాన పోలేదు

గత ప్రభుత్వంలో రుషికొండ రాజ భవంతి నిర్మాణ నిధులను ఫిల్డర్ బెడ్ల కోసం వాడి ఉంటే ప్రజలకు ఆరోగ్యం దక్కేది

గత పాలకులు చేసిన తప్పిదాలను సరిదిద్దడానికి సమయం సరిపోతోంది

గుర్ల అతిసార ఘటన విచారకరం... కలుషిత నీరే కారణం

బహిరంగ మలవిసర్జన నిరోధానికి చైతన్య కార్యక్రమాలు

మృతుల కుటుంబాలకు వ్యక్తిగత నిధులతో ఒక్కో కుటుంబానికి రూ.లక్ష సాయం

జల్ జీవన్ మిషన్ నిధులతో గ్రామీణ రక్షిత నీటి సరఫరాకు మంచి రోజులు

ఇప్పటికే రూ.580 కోట్ల విడుదల... పనులు చేస్తే మరిన్ని నిధులు

గుర్ల అతిసార పరిస్థితులపై విజయనగరం జిల్లా అధికారులతో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



2లో



# పోలీసుల సంక్షేమానికి ఏడాదికి రూ. 20 కోట్లు

విశ్రాంతి అనేది లేకుండా ప్రజల రక్షణ కోసం నిత్యం కష్టపడే వాళ్లు పోలీసులు

**ఎపి పోలీస్ అంటే ఒక బ్రాండ్...నక్సలిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని అణిచివేసిన చరిత్ర ఉంది**

**మళ్లీ పోలీసు శాఖను బలోపేతం చేస్తాం....నాలుగు నెలల్లో రూ.100 కోట్లు ఇచ్చాం**

**రూ.12 కోట్లతో తన ఇంటికి కంచె వేసుకున్న గత సిఎం....ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ కోసం రూ. 10 కోట్లు ఇవ్వలేదు**

**సర్వేరాళ్లకు రూ. 700 కోట్లు ఖర్చు చేసిన గత సిఎం... సీసీటీవీ కెమెరాల నిర్వహణకు కోసం రూ. 10 కోట్లు కూడా విడుదల చెయ్యలేదు**

**గత ప్రభుత్వం పోలీసు శాఖలోనే రూ. 763 కోట్లు బిల్లులు పెండింగ్ పెట్టింది**

**రానున్న రోజుల్లో 6100 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం...సాకేంతికంగా సౌకర్యాలు కల్పిస్తాం**

**పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగం**


ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడ, ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1959, అక్టోబర్ 21వ తేదీన భారత్-చైనా సరిహద్దు లఢక్ లోయలో భారతదేశ పోలీస్ బృందంపై చైనా ఆకస్మిక దాడి చేసిందన్నారు. తక్కువ సిబ్బంది ఉన్నా.. ప్రాణాలు పోతాయని తెలిసినా లెక్కచేయకుండా తిరుగుబాటు చేశారన్నారు. ఆ సంఘటనలో పదిమంది పోలీ సులు ప్రాణాలు కోల్పోయారన్నారన్నారు. అలాంటి త్యాగవీరులను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామన్నారు. మన రాష్ట్రంలో చూస్తే విధి నిర్వహణలో సీనియర్ అధికారులు సైతం ప్రాణత్యాగం చేశార న్నారు. ఐపీఎస్ అధికారులు కేఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర వంటి వారు న్యాయం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం పనిచేసి, ప్రాణత్యాగం చేశారన్నారు. ఇలా అనేక మంది మరణించారన్నారు. వారందరి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానన్నారు. వారి స్ఫూర్తి ప్రతి పోలీ స్‌లోనూ ఉందన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు అండ గా నిలిచా మన్నారు. వారి కుటుంబ సభ్యులు ఉన్నత సర్వీసుల్లో ఉంటూ నేడు రాష్ట్ర ప్రగతికోసం పనిచేసే పరిస్థితికి వచ్చారన్నారు.అన్ని శాఖల కంటే పోలీస్ శాఖ అత్యంత కీలకమని.. సమాజ హితం కోసం చేసే కృషిలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారు.

మిగతా 2లో

## మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి కానుక

### దీపావళి కానుకగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు



-అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నెల 31వ తేదీ నుంచి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు

-ఏడాదికి రూ.2,684కోట్ల రూ.ల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం చంద్రబాబు ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర మహిళలకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 31 నుంచి.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తామని ప్రకటించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొ రేషన్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరే షన్

మిగతా 2లో

## దీపావళి కానుకగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు

మొదటిపేజీ తరువాయి

ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా.. ఈ నెల 24 నుంచి బుకింగ్ ఏర్పాట్లు చేయాలని.. 31 నుంచి గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని చంద్రబాబు చెప్పారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్ధిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీ జమ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్పీజీ కనెక్షన్ కలిగి అర్హత గల ప్రతీ కుటుంబానికి ఈ పథకం వర్తింపచేయాలని స్పష్టం చేశారు.

కాగా, పథకం అమలు, విధి విధానాలపై సమీక్షించారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.2,684 కోట్ల భారం పడనుందని.. ఐదేళ్లకు రూ.13,423 కోట్ల భారం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## గత అయిదేళ్లలో రాష్ట్రంలో నీటిశుద్ధి ఫిల్టర్ బెడ్లను మార్చిన పాపాన పోలేదు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'గత ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. పంచాయతీలకు నిధులు ఇవ్వడం కాదు కదా... కనీసం రక్షిత తాగు నీరు కోసం శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్లను కూడా మార్చలేదు. ఫలితంగా గ్రామీణ తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తి కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయ'ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వం మీద తప్పులు తోసేయాలని ఈ మాటలు చెప్పడం లేదని, రూ.600 కోట్లు వెచ్చించి రుషికొండ మీద రాజభవనం కట్టుకున్నారు తప్పితే, ఆ డబ్బుతో పేద ప్రజలకు మంచినీరు అందేలా ఫిల్టర్ బెడ్లను మార్చాలన్న ఆలోచన రాకపోయిందే అన్న ఆవేదనే నన్ను ఈ మాటలు మాట్లాడేలా చేస్తోందన్నారు. ఆ మొత్తంతో రక్షిత తాగు నీటికి నిర్వహణ పనులు చేసి ఉంటే ప్రజలకు ఆరోగ్యం దక్కేది అని చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు చేసిన తప్పిదాలను సరిజేయడానికి తమ పాలనా సమయం సరిపోతోందని నిరాశను వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా, గుర్ల గ్రామంలో అతిసార ప్రభావంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం పవన్ కళ్యాణ్ విజయనగరం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగాపవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ''కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలకు కట్టుబడి ఉంది. ప్రజల సమస్యల పట్ల పూర్తిస్థాయి బాధ్యతతో ఉంటుంది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికే మాకు చాలా సమయం పడుతోంది. నా శాఖల బాధ్యతలు తీసుకున్న తరవాత గత ప్రభుత్వ హయాంలోని లెక్కలు చూస్తుంటే, నిధుల మళ్లింపు చూస్తుంటే గ్రామీణ పరిపాలన మీద ఇంత నిర్లక్ష్యం చేశారా అని బాధేస్తోంది. అధికారులు, సిబ్బందిని దేనిపై ప్రశ్నించినా గత ప్రభుత్వంలో నిధుల లేమి, నిర్లక్ష్యం, నిర్లిప్తతే సమాధానం అవుతోంది. పాలన విషయాల్లో మేం తప్పించుకోవాలని భావించడం లేదు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటాం.జల్ జీవన్ కు నిధులొచ్చాయి గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా దారి మళ్లించింది. రూపాయి కూడా పంచాయతీల ఖాతాల్లో జమ చేయలేదు. పంచాయతీల్లో నిధులు లేక నిర్వహణ లేక పలు పనులు మూలనపడ్డాయి. దీంతో గ్రామాల్లో అన్ని రకాలుగా పాలన కుంటుపడింది. పారిశుధ్య సమస్యల తోపాటు తాగునీటి సమస్యలు పంచాయతీలను చుట్టుముట్టాయి. గత పాలకులు చేసిన పాపాలు ఇప్పుడు బయటపడి శాపాలుగా మారుతున్నాయి. విజయనగరం జిల్లా గుర్ల ఘటన చాలా బాధాకరం. స్వచ్ఛమైన తాగు నీరు పొందటం అనేది పౌరుల ప్రాథమిక హక్కు. అది కలుషితం కావడం బాధాకరం. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ కింద ఈ నెల 18వ తేదీన రూ.580 కోట్ల నిధులు వచ్చాయి. ఆ నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తే మరిన్ని నిధులు వచ్చేందుకు అవకాశం ఉంది. గ్రామాల్లో తాగునీటి వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు జలజీవన్ మిషన్ నిధులను వినియోగించుకుంటాం. ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని పూర్తి స్థాయిలో అన్ని గ్రామాలకు రక్షిత మంచినీరు అందించేలా తగిన చర్యలు తీసుకుంటాం.చంపానది కాలుష్య నివారణపై దృష్టిగుర్ల అతిసారం ఘటనకు చంపావతి నది కాలుష్యం కారణమని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. చంపావతి నది నుంచి 29 గ్రామాలకు నీరు సరఫరా అయ్యే పంపింగ్ స్కీంను పరిశీలించాను. ఇతర గ్రామాల్లో నీటి కాలుష్యం తక్కువే అయినా గుర్లకు సంబంధించి పైపులైన్లలో నీరు ఒత్తిడి వల్ల వెనక్కు వచ్చే సమయంలో కలుషితం అయి ఉండొచ్చని తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం చంపావతి నది నీరు పూర్తి స్థాయిలో కలుషితం అయిపోయింది. దాన్ని నివారించాలి. నదిలో, నది ఒడ్డున చెత్తను వేయడం వల్ల అది కుళ్లిపోయి నది నీటిలో కలుస్తోంది. అదే నీటిని మళ్లీ ప్రజలు శుద్ధి చేయకుండానే తాగుతున్నారు. దీనివల్ల అతిసారంతోపాటు ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. గ్రామాల్లో తాగునీటి వనరులను భద్రంగా ఉంచుకునే విషయంలో శాశ్వత పరిష్కారం ఆలోచిస్తున్నాం. మంచి నీటి చెరువులు, కుంటలు ఇతర మంచినీటి వనరుల పాయింట్లను తీర్చిదిద్ది, అక్కడ ఏ మాత్రం అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకుంటాం. చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే గ్రామీణుల ఆరోగ్యానికి కూడా రక్షణగా ఉంటుంది. బహిరంగ మలవిసర్జనపై చైతన్య కార్యక్రమాలు గ్రామాల్లో ఇప్పటికీ బహిరంగ మలవిసర్జన జరుగుతోంది.ఇళ్లలోని మరుగు దొడ్లను గ్రామీణులు వాడటం లేదు. దీంతో నదీ ప్రాంతాలు, కాలువలు, వాగులు, వంకలు కలుషితం అవుతున్నాయి. గుర్ల ఘటనకు కూడా చంపావతి నది ఒడ్డున బహిరంగ మలవిసర్జన కూడా కారణం. దీనిపై జిల్లా కలెక్టరు శ్రీ అంబేడ్కర్ గారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ చైతన్యం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించాను. దీనిపై ప్రజల్లో కూడా అవగాహన రావాల్సిన అవసరం ఉంది. బహిరంగ మల విసర్జన చేస్తే అది మీ అనారోగ్యానికి దారి తీయడంతో పాటు... ఇతరుల ఆరోగ్యాన్ని హరిస్తుందని తెలుసుకోవాలి. బహిరంగ మల విసర్జన నిరోధానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు, నిధులు వెచ్చిస్తున్నాయి. అవసరం అని చెప్పిన వారికి వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. దీన్ని ప్రజలు ఉపయోగించుకునేలా క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన పెంచాలి. అప్పుడే ప్రజలంతా నిండు ఆరోగ్యంతో ఉంటారు.మృతుల కుటుంబాలకు వ్యక్తిగతంగా రూ.లక్ష సాయం గుర్ల ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సీనియర్ ఐఏఎస్ అధికారివి జయానంద్తో విచారణ చేయించాలని ఆదేశించారు. అతిసారానికి గల కారణాలు ఏమిటో పూర్తిస్థాయిలో నివేదిక ప్రకారం ప్రభుత్వం తరఫు నుంచి బాధితులకు తగిన పరిహారం అందిస్తాం. ప్రస్తుతం నా సొంత నిధుల నుంచి బాధిత పది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున అందిస్తాను. మృతుల పిల్లల విద్యకు తగిన భరోసా ఇస్తాం. మానవతా దృక్పథంతో ఈ నిధులు వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తాయని భావిస్తున్నాను. నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం కూడా తగిన విధంగా స్పందిస్తుంది. రాష్ట్రంలో ఉన్న పంచాయతీల్లో ముఖ్యంగా తాగునీటి అవసరాలకు సంబంధించి పనులపై దృష్టి పెడతాం. దీనికి ఒక పక్కా ప్రణాళికతో ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నిధులను తీసుకువచ్చేలా ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడుతాను. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత తాగునీటి వ్యవస్థకు జీవం పోస్తాం'' అని చెప్పారు.

# ఏది చట్టం...ఏది న్యాయం..?

మొదటిపేజీ తరువాయి

చేకూర్చే విధం గా ఉన్న ఈ విధానాన్ని నివారించడానికి, నేడు చాలా దేశాల్లో, ప్రజలచే ఎన్నుకోబడిన పార్ల మెంటు లేదా శాసనసభలో ప్రజాప్రతినిధులు చట్టాలు వ్రాసి ఓటింగ్ విధానం ద్వారా ఆమోదింపజేస్తున్నారు.నేడు దేశాలు సమాజం యొక్క సుస్థిర నిర్మాణం కోసం రాజ్యాంగాన్ని కలిగి ఉన్నాయి, అవసరమైన మరిన్ని కొత్త చట్టాలను రూపొందించాయి. చట్టపరమైన కోడ్ అనేది అమలు చేయబడిన చట్టాల యొక్క వ్రాతపూర్వక రికార్డు. దీనిలో పోలీసు, కోర్టుల పాత్రలు, బాధ్యతలు, చట్టాన్ని ఉల్లంఘించినందుకు విధించే శిక్షల రకాలు వంటి చట్ట అమలుకు సంబంధించిన అంశాలు ఉంటాయి.చట్టాలు అవి స్థాపించబడిన దేశం లేదా ప్రాంతాన్ని బట్టి మారవచ్చు, చట్టం లేదా న్యాయపరమైన నిర్ణయాలు వంటి వివిధ చట్టపరమైన మార్గాల ద్వారా సృష్టించబడతాయి. చట్టాలకు పౌరులు కట్టుబడి ఉండాలి, అమలు చేయదగినవి, అంటే వ్యక్తులు, సంస్థలు వాటిని అనుసరించాల్సిన అవసరం ఉంది. చట్టాన్ని అమలు చేయడం అనేది సాధారణంగా న్యాయస్థానాలు, చట్ట అమలు సంస్థల వ్యవస్థను కలిగి ఉంటుంది, వ్యక్తులు, సంస్థలు చట్టానికి కట్టుబడి ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసుల వంటి చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలదే, అలా చేయకపోతే జరిమానాలు లేదా జైలు శిక్ష వంటి పరిణామాలను వ్యక్తులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉల్లంఘించినవారిని జవాబుదారీగా ఉంచడం క్రమాన్ని నిర్వహించడం, చట్టాన్ని ఉల్లంఘించకుండా నిరోధించడం వంటి బాధ్యతలను పోలీసులు నిర్వహిస్తారు.

జర్నలిజం అనేది సంఘట నలు, వాస్తవాలు, ఆలోచనలు మరియు వ్యక్తుల పరస్పర చర్యపై నివేదికలను తయారు చేసే పంపిణీ. ఇది "రోజు వార్తలు" మరియు సమాజానికి కనీసం కొంత ఖచ్చితత్వాన్ని తెలియజేస్తుంది.జర్నలిజానికి తగిన పాత్ర దేశం నుండి దేశానికి మారుతూ ఉంటుంది, అలాగే వృత్తి గురించిన అవగాహనలు మరియు దాని ఫలితంగా వచ్చే స్థితి. కొన్ని దేశాల్లో, వార్తా మాధ్యమాలు ప్రభుత్వంచే నియంత్రించబడతాయి ఇతరులలో, వార్తా ప్రసారాలు ప్రభుత్వం నుండి స్వతంత్రంగా ఉంటాయి మరియు ప్రైవేట్ పరిశ్రమగా పనిచేస్తాయి .ఇంటర్నెట్ మరియు స్మార్ట్‌ఫోన్ల విస్తరణ 21వ శతాబ్దం ప్రారంభం నుండి మీడియాలో గణనీయమైన మార్పులను తీసుకువచ్చింది. వార్తాపత్రికలు, మ్యాగజై న్లు లేదా టెలివిజన్ న్యూస్ ఛానెల్ల సంప్రదాయ ఫార్మాట్లకు విరుద్ధంగా ప్రజలు ఇ-రీడర్లు , స్మార్ట్‌ఫోన్లు మరియు ఇతర వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా వార్తలను ఎక్కువగా వినియోగి స్తున్నందున ఇది ప్రింట్ మీడియా ఛానెల్ల వినియోగంలో మార్పును సృష్టించింది . వార్తా సంస్థలు తమ డిజిటల్ వింగ్‌ను పూర్తిగా మానిటైజ్ చేయడానికి సవాలు చేయబడ్డాయి, అలాగే వారు ప్రింట్‌లో ప్రచురించే సందర్భాన్ని మెరుగుపరచడం. వార్తాపత్రికలు డిజిటల్ ఆదాయాల వృద్ధి రేటు కంటే ప్రింట్ ఆదాయాలు త్వరగా మునిగిపోతున్నాయి. జర్నలిజంలో 242 పైగా నీతి నియమాలు ఉన్నాయి, ఇవి ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో మారుతూ ఉంటాయి. ప్రజలు మరియు పాత్రికేయులు వంటి వివిధ సమూహాల వ్యక్తుల పరస్పర చర్చ ద్వారా నీతి నియమాలు సృష్టిం చబడతాయి. చాలా వరకు నీతి నియమాలు కోడ్ వ్రాయబడిన సమాజంలోని ఆర్థిక మరియు రాజకీయ విశ్వాసాలకు ప్రాతి నిధ్యం వహిస్తాయి. లక్ష్యంగా ఉండడం, సత్యాన్ని అందించడం మరియు నిజాయి తీగా ఉండటం. జర్నలిజానికి సార్వత్రిక ప్రవర్తనా నియమావళి లేదు. ఒక వైద్యుడు లేదా న్యాయవాది వంటి నిర్దిష్ట నియమాలను అనుసరించడానికి వ్యక్తులు చట్టబద్ధంగా బాధ్యత వహించరు. జర్నలిజంలో సార్వత్రిక ప్రవర్తనా నియమావళిని రూపొందించడానికి చర్చలు జరిగాయి. విశ్వసనీయత , సమర్థనీయమైన పర్యవసానాలు మరియు మానవత్వం యొక్క దావా కోసం మూడు క్లెయిమ్‌లను కలిగి ఉండటంపై ఒక సూచన కేంద్రీకృతమై ఉంది . విశ్వసనీయత దావాలో, జర్నలిస్టులు ప్రజలకు విశ్వసనీయమైన మరియు విశ్వసనీయమైన సమాచారాన్ని అందించాలని మరియు సమాచారం యొక్క స్వభావాన్ని మరియు దాని సముపార్జనను ప్రశ్నించడానికి ప్రజలను అనుమతించాలని భావిస్తున్నారు. సంభావ్య హానికరమైన కథనం యొక్క ప్రయోజనాలు మరియు నష్టాలను తూకం వేయడం మరియు తదనుగుణంగా వ్యవహరించడంపై కేంద్రీకృతమై ఉంది. సందేహాస్పద పద్ధతులతో ఒక ప్రొఫెషనల్‌ని బహిర్గతం చేయడం; మరోవైపు, సమర్థించదగిన పర్యవసానంగా వ్యవహరించడం అంటే దుఃఖంలో ఉన్న కుటుంబం గురించి కరుణతో రాయడం. జర్నలిస్టులు ప్రపంచ జనాభా కోసం వ్రాస్తున్నారని మరియు అందువల్ల దేశం, నగరం మొదలైనవాటికి చిన్న విధేయతలను నివారించి, వారి పనిలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ సేవ చేయాలని పేర్కొంది.ఇది జర్నలిజమంటే.. ఇది తెలియని వారు కూడా జర్నలిజం చట్టాలు అని పెద్ద పెద్ద మాటలు అంటుంటే ఆచ్చర్యపడాల్సిన పరిస్థితి నెలకొంది. అర్థం కాని వారికి ఎంత చెప్పినా అపార్థం తప్ప ఆచరణ ఉండదు.

# ఓ గాయని విషాధ గాధ

మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ అడుగుదాట వేసిన తర్వాత ఆలోచించినా ఉపయోగమేలా అని ఆ గాయకుడితో పూర్తిగా పయనించేందుకు సిద్ధమైతే, భగవంతుడు ఈ బంధాన్ని ఒప్పుకోలేదో, ఓర్వలేకపోయాడో, లేక అపవిత్రం అనుకున్నాడో ఈ సమాజం ఏమనుకున్నదో తెలియదు కానీ అనతి కాలంలోనే ఆ గాయకుడు ఈ గాయనికి, ఈ కళారం గానికి అందనంత దూరానికి వెళ్లిపోయాడు. ఆఖరి మజిలీలో ఆ గాయకుడ్ని కాపాడుకునేందుకు ఇంకొక గాయనితో కలిసి అంబులెన్స్ లో ఆసుపత్రులకు తరలించి అనేక విధాల ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆ భగవంతుడు చిన్నచూపు చూశాడు.

ఆ తదనంతరం ఆ గాయకుడు సమాజానికి సోదరిగా చెప్పకున్న మరో స్త్రీ ఈ గాయకుడితో జీవితాన్ని పంచుకోవాలని సిద్ధపడ్డ గాయనికి, ఒక్కొక్కటిగా అతని గత జీవితపు గాథలను తెలియపరుస్తూ గాయని గుండెను మరింత గాయం చేసింది. ఒక వైపు ఈ గాయాలన్నీ భరిస్తూ, గాయకుడు లేడన్న బాధను భరించాలో లేక తాను కూడా గాయకుడి దగ్గరికి చేరుకోవాలని తొందరపాటు నిర్ణయం కావచ్చు లేక తన తనువును చాలించుకోవాలన్న తపన కావచ్చు.ఏది నిర్ణయించుకోవాలో తెలియక కొట్టుమిట్లాడుతున్న సందర్భంలో కళా రంగంలో జరుగుతున్న కుట్రలు కుతంత్రాలు తన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంటే మరోవైపు గాయకుడి కుటుంబ సభ్యుల నుంచి ఘోరమైన అవమానాలు ఎదుర్కొంటూ, మరోవైపు నిందలను మోస్తూ, గాయకుడి గానం తప్ప గాయకుడి కుటుంబం అంతా కూడా గందరగోళమేఅని తెలిసినా ఆ గాయకుడి కుటుంబం అంత గంధరగోళం అని తెలిసి ఆ గాయకుడిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న చివరి నిముషంలో చిల్లర కర్చులకు కూడా ఆలోచన చేసి ఆర్థికంగా వనరులు సమకూర్చాలని అన్నప్పటికే అదే హడావిడి తో ఆ గాయకుడి మీద ఉన్న ప్రేమాభిమానాలతో పరుగులు పెట్టెలోపే అక్కడ ప్రాణాలు పోయాయి. అక్కడ కూడా అవమానాలు, ఆపనిందలు భరించక తప్పలేదు.

కనీసం ఆ గాయని కూడా తమ కుటుంబంలో ఆడపిల్ల లాంటిది కాదా అనే ఆలోచన చెయ్యకుండా, అడిగినంత డబ్బు సమకూర్చలేదని తమ కుటుంబంలో ఒక ఆడపిల్లగా ఏ మాత్రం చూడకుండా తమ స్వార్థం కోసం తమ కుటుంబంలో అడిగినంత డబ్బులు సమకూర్చలేదని తమ స్వార్థం కోసం అబద్దాలను నిజాలు చేయుటకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఇందులోని నిజ నిజాలు గాయపడ్డ గాయనికి, సోదరి అనబడే మరొక గాయనికి మాత్రమే తెలుసు. అందుకు ఆధారాలు కూడా గాయపడ్డ గాయని దగ్గర ఉన్నాయి. అయినా కూడా గాయకుడి రహస్యాలు తెలిపిన ఆ సోదరి .. గాయపడ్డ గాయని నీ కళారంగంలో తప్పుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తూ పబ్బము గడుపుకుంటుందని తెలిసిన పేదవి విప్పలేని పెద్ద మనుషులు ఈ కళా రంగంలో ఉన్నారని చెప్పటంలో సందేహం లేదు. నాడు గాయకుడు పంచన చేరి పబ్బం గడుపుకున్న వారంతా గాయపడ్డ గాయని మరణాన్ని కోరుకుంటున్నారేమో అన్న అనుమానానికి ఎక్కడా కూడా తీసిపోని విధంగా అక్రమ సంబంధాలు, విపరీతమైన చెడు ప్రచారాలు, ఆఖరికి శరీరాకృతిపై కూడా ఊరూవాడలా తలుపు తట్టి పుకార్లు షికార్లు చేస్తుంటే, ఓ చిన్న పొరపాటుకు తనకు ప్రయాత్శ్చిత్తమ్ చేసుకునే అవకాశం కూడా లేకపోయిందని, ఆ గాయని తన ఆత్మకథని ఆత్మహత్యాయత్నం చేసుకుందాం అని అన్ని వివరాలు తన తప్పు ఒప్పులను కూడా అందులో చేర్చి నిజాలను నిర్భయంగా ఒప్పుకొని తప్పు తన వైపు మాత్రమే కాదని ఇద్దరు కలిస్తేనే కదా తప్పు జరిగేది అని తెలిసినా సమాజం నుండి కేవలం గాయనీయే తప్పు చేసిందని ముద్ర వేస్తున్నా, సాటి మహిళలు, తండ్రి లాంటి వయసున్న పురుషులు, అన్నా అని పిలిచినా అనాలోచితంగా ఆలోచించే మానవ మృగాల నుంచి ఇక తప్పించుకోలేమని ఒక ఆలోచనకు వచ్చి తాను కూడా తనువు చాలిద్దామని తహతహలాడిపోయింది. ఈ తడబాటును గమనించిన తోటి బంధువులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అంతకంటే ఎక్కువగా అన్ని విధాలుగా రక్షణగా నిలుస్తున్న వారు అడుగడుగునా ఆలోచనలను మారుస్తూ ముందుకు తీసుకెళ్తుంటే, గుండెకు తగిలిన గాయం, విరిగిన మనసు, భరించలేని ఆవేదన, బ్రతుకు మీద ఆశ సమాజం పట్ల చిన్నచూపు, మానవ మృగాల మీద మితిమీరిన కోపం ఉన్నా, "ఆడది అబల కాదు సబల" అన్నది కేవలం మాటలకే పరిమితం అని తెలిసిన సరే ఇంక పాటలు పాడుకుంటూ జీవిత పోరాటాన్ని కొనసాగిద్దాం అనుకుంటే, ఈ పోరాటంలో చేయని పొరపాటుకు సిగపట్లు పట్టుకొని కొట్టించుకోవలసిన పరిస్థితి ఈ కళా రంగంలో చోటు చేసుకుంది. ఒక గాయని ఇంకొక గాయనిని బహిరంగంగా దాడి చేసి బాధించటానికి వెనుక ఉన్న మానవ మృగాలు ఎవరో తెలిసినా దాడి చేసిన గాయని తాను కూడా ఒక ఆడదే అన్న ఆలోచన చేయలేకపోయింది. అంతిమంగా మానవ మృగాలు మానసిక ఆనందాన్ని పొందుతుంటే, ఇక్కడ మానవతుల పరువు బజారున పడుతుంది. ఇందుకు గల కారణాలు ఏమిటి, ఎందుకు, ఎలా?! అని ఆలోచన లేని స్థితి ఈ కళా రంగంలో ఉండటం గాయనీ గాయకులు చేసుకున్న దౌర్భాగ్యం అని చెప్పాలి. ఎప్పుడు మారుతుందో ఈ కళా రంగం తీరు అని గాయపడ్డ గాయని ఆవేదనతో ఎదురు చూస్తూ ఉంది. ...

ఇది ముగింపు కాదు.

# పోలీసుల సంక్షేమానికి ఏడాదికి రూ. 20 కోట్లు

మొదటిపేజీ తరువాయి

ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు రాత్రి, పగలూ అని లేకుండా కష్టపడేది పోలీసులు అని అన్నారు. సంఘ విద్రోహ శక్తులు అనేక రూపాల్లో సమాజానికి సవాళ్లు విసిరే సందర్భంలో వాటిని ఎదుర్కొంటూ ప్రజలను కాపాడటంలో పోలీసుల కృషి వెలకట్టలేనిదన్నారు. 24X7 గా పాటు పనిచేస్తూ విధుల్లో ఉండే పరిస్థితన్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ప్రజలను కాపాడటంలో విశేష కృషి చేసిన పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని బ్రహ్మోత్సవాలు, ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు సమయంలో పోలీసులు బాగా పనిచేశారన్నారు. శాంతి, భద్రతలను కాపాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా దర్శనం చేసుకునేలా కృషిచేశారన్నారు.ఏపీ పోలీసులు సమైక్యాంధ్రప్రదేశ్‌లో గానీ, ఇప్పుడుగానీ దేశంలో ఓ ప్రత్యేక బ్రాండ్ ఉన్న పోలీసులుగా గుర్తింపు సాధించారన్నారు. నక్సలిజాన్ని, కమ్యూనల్ హింసను, ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన ఘనత ఏపీ పోలీసులకే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జీరో క్రైమ్ ఉండాల, ఎవరైనా నేరాలు చేయాలంటే భయపడే పరిస్థితి రావాలని, దానికోసం సమర్థవంతమైన, పటిష్టమైన వ్యవస్థకు శ్రీకారం చుట్టాలన్నారు. శాంతి, భద్రతలు అనేవి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్నారు. పోలీసు సంక్షేమం అనేది ఈ ప్రభుత్వ బాధ్యత, పోలీసు వ్యవస్థను పటిష్ట యంత్రాంగంగా తయారుచేయడం మా కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు.పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తెచ్చాం: 2014 తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని, అవసరం మేరకు వాహనాలు, పరికరాలు, సాంకేతిక సౌకర్యాలను అందుబాటులో ఉంచామన్నారు. ఏపీ పోలీస్ అంటే దేశంలోనే మోడల్ పోలీస్ గా ఉండాలనే ఉద్దేశంతో వివిధ చర్యలు తీసుకున్నామన్నారు. 2014-19లో రూ. 600 కోట్లు ఖర్చు చేశామన్నారు. కొత్తగా వాహనాలకు రూ. 150 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలీస్ స్టేషన్లు, నివాస క్వార్టర్స్‌లో మౌలిక సదుపాయాలు కోసం, మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్, టెక్ టవర్ నిర్మాణం కోసం రూ. 170 కోట్లు ఖర్చుచేశామన్నారు. పోలీసుకార్యాలయాల మరమ్మతులు, నిర్వహణ కోసం రూ. 60 కోట్లు ఖర్చు చేశామన్నారు. అధునాతన టెక్నాలజీ రావాలనే ఉద్దేశంతో రూ. 27 కోట్లు ఖర్చుచేసి, ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేశామన్నారు. దేశంలోనే అత్యాధునిక ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌ను సమైక్యాంధ్రాలో ఆనాటి ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేశామన్నారు. కమ్యూనికేషన్ సిస్టమ్, డేటా సెంటర్ కోసం రూ. 25 కోట్లు, ఆయుధాలు, మొబిలిటీ, ఇతర నిర్మాణాల కోసం రాష్ట్ర వాటా కింద రూ. 80 కోట్లు, పోలీసు సంక్షేమం కోసం అయిదేళ్లలో రూ. 55 కోట్లు, ఈ-ఆఫీస్ కోసం రూ. 20 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇలా 617 పనులకు రూ. 320 కోట్లు ఖర్చు చేసి ముందుకెళ్లుతున్నామన్నారు. పోలీసు శాఖను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎక్కడికక్కడ సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు గ్రేహౌండ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. విశాఖపట్నంలో దీనికోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. కేంద్రం రూ. 219 కోట్లు ఇచ్చేందుకు సిద్ధపడితే గత ప్రభుత్వం అది కూడా తీసుకోలేకపోయారన్నారు. కొత్తగా ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఏర్పాటుచేయడం, రీజనల్ ల్యాబ్స్ ఏర్పాటుచేయడానికి కేంద్రం రూ. 152 కోట్లు మంజూరుచేస్తే అదికూడా తీసుకోలేకపోయారన్నారు. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు, ఆధునికీకరించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు ముందుకొస్తోందన్నారు. పోలీసులపై పెట్టే పెట్టుబడి.. రాష్ట్ర అభివృద్ధికి పెట్టే పెట్టుబడిగా భావించి రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు కృషిచేస్తున్నాయన్నారు. సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిస్తున్నాం.. నేను ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎప్పుడూ పోలీసు వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు శాఖకు ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకుందన్నారు. మనవద్ద అధునాతన ఎక్విప్‌మెంట్ లేకుంటే నేరస్థులతో పోరాడలేమని, పోలీసు వ్యవస్థపై ప్రత్యేక దృష్టిపెడతామని, ఆధునిక పరికరాలు తెప్పిస్తామన్నారు.. రూ. 100 కోట్ల పైబడిన బిల్లులుంటే వాటన్నింటినీ పరిష్కరించామన్నారు. దిశ చట్టం లేదుగానీ.. దిశ పేరుతో వాహనాలకు రూ. 16 కోట్ల బిల్లు పెండింగ్ పెడితే అవి కూడా చెల్లించామన్నారు. కమ్యూనికేషన్ పరికరాలు, నిర్మాణాలు, సైబర్ ల్యాబ్ కోసం గత ప్రభుత్వం రూ. 20 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. కేంద్రమిచ్చే నిధుల్లో రాష్ట్ర వాటా కింద 2021-22 వరకు ఇవ్వాల్సిన రూ. 61 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. ఎవరైనా తప్పుచేస్తే వెంటనే వారిని పట్టుకునే వ్యవస్థ మనదగ్గర ఉంటే ఎవరైనా భయపడే పరిస్థితి ఉంటుందన్నారు.

గత ప్రభుత్వం హయాంలో కక్షసాధింపు, రాజకీయ వేధింపుల కోసం పోలీసులను తయారుచేసే పరిస్థితికి వచ్చారన్నారు. అలాంటి పనులకు ప్రతిష్టాత్మక ఐపీఎస్ వ్యవస్థను ఉపయోగించారన్నారు. పోలీసులంటే రాగద్వేషాలకు అతీతంగా పనిచేసే వ్యవస్థ, నేరస్థులు ఏ రూపంలో వచ్చినా పసిగట్టి సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యవస్థ అని అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి రక్షణ కోసం రూ. 12 కోట్లతో కంచె వేసుకొన్నారన్నారు. ఫింగర్ ప్రింటింగ్ ఐడెంటిఫికేషన్ వంటి వ్యవస్థ నిర్వహణ కోసం అయిదేళ్లలో రూ. 10 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. మరోవైపు సర్వే రాళ్లపైన రూ. 700 కోట్లు తగలేసిన వ్యక్తి సీసీటీవీ కెమెరాల కోసం రూ. 700 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. ఈ మొత్తం ఇచ్చుంటే ఈరోజు అఘాయిత్యాలు జరిగే పరిస్థితి ఉండేది కాదన్నారు. విశాఖలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న వ్యక్తి పోలీసులకు సరెండర్ లీవ్‌లు ఇవ్వకపోవడం చాలా బాధాకరన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

### - విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను శాఖాధిపతులే స్వయంగా పరిష్కరించాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ నిర్వహించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఏడు ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందులో పన్ను సంబంధించి, అనధికార ఆక్రమణ గురించి, సిసి రోడ్ వేయుటకు, త్రాగునీటి సరఫరా కొరకు, దోబీ ఖానా వద్ద బడ్డిని తొలగించుటకు, కమ్యూనిటీ హాల్ తదితర అంశాలపై ఫిర్యాదులను కమిషనర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ శాఖధిపతులందరూ తమ తమ శాఖల్లో ఉన్న సచివాలయం సిబ్బందిని పర్యవేక్షిస్తూ ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం వల్ల ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా చూసుకోగలమని తెలిపారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అసిస్టెంట్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎస్ ఈ (వర్క్స్) పి సత్యనారాయణ, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) సత్యకుమారి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే రోడ్డు విస్తరణలో అపోహలు వీడండి....

### -మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు



ప్రజాభూమి, హిందూపురంటౌన్

మున్సిపల్ శాఖ పట్టణాభివృద్ధిలో భాగంగా రైల్వే రోడ్డును 70 అడుగులతో విస్తీర్ణ చర్యలు తీసుకోవడం కోవడం జరిగిందని, ఇందులో ఏలాంటి సందేహం లేదని, ఎవరికైన అపోహలు ఉంటే వీడాలని మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు సూచించారు. సోమవారం రైల్వే రోడ్డు భవన యజమానులులతో కలిసి టిడిపి నాయకులు జెఈ వెంకటస్వామి మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులును కమిషనర్ ఛాంబర్ లోళ కలిశారు. ఈ సందర్భంగా రైల్వే రోడ్డు విస్తీర్ణ విషయంపై కమిషనర్ తో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గతంలో నిర్ణయించిన విధంగా 70 అడుగులతోనే రోడ్డు విస్తరిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ లో మాత్రం 100 అడుగులతో విస్తీర్ణం చేస్తున్నామన్నారు. ఇక నష్ట పరిహారం విషయంలో ఎవరూ ఆధైర్య పడాల్సిన అవసరం లేదని, నష్ట పోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నష్ట పరిహారం అందిస్తామన్నారు. పట్టణ ప్రజలందరూ పట్టణాబివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన యజమానులు పాల్గొన్నారు. కాగా ఇదే విషయంపై వైసిపి కౌన్సిలర్లు కమిషనర్ ను కలిశారు. వారికి సైతం ఇదే విషయాన్ని వివరించి, పట్టణాభివృద్ధికి సహరించాలని కోరారు.

## 25న ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక శిబిరం

ప్రజాభూమి, హిందూపురంటౌన్

జిల్లా వ్యాప్తంగా వినికిడి సమస్య ఉన్న వారి కోసం ఈ నెల 25న హిందూపురం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలోని డిఈఐసి భవనంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్యాధికారి మంజువాణి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దీన్ దయాల్ శ్రవణా ఫౌండేషన్, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ చెవుడు నిర్మూలన నియంత్రణ సంయుక్తంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న 0–19 సం.ల వయసు ఉండి, వినికిడి సమస్యతో బాధపడుతున్న వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్ ఫొటోలతో చెవి డాక్టర్ పరీక్షించి రాసి ఇచ్చిన ఓపి చీటీ, ఆడియాలజిస్ట్ నివేదికతో పాటు పాటు అన్ని వివరాలు తీసుకుని రావాలని కోరారు. ఈ క్యాంపును చెవుడుతో బాధ పడుతున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కండి

ప్రజాభూమి, వేంపల్లె



అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం భారత ప్రభుత్వము క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర కడప శాఖ మరియు వేంపల్లి మానవతా సంయుక్త ఆధ్వర్యంలో ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం పేరుతో చైతన్య స్కూల్ నందు నేలతల్లిని సంరక్షించడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి. అమ్మ పేరు మీద మొక్క నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో బాధ్యత రహితంగా తీసుకోవాలి, సామాజిక బాధ్యత కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాలలో చెట్లను పరిరక్షించి పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని వేంపల్లి మానవతా సేవా సంస్థ శాఖ చైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సమన్వయకర్త సుబ్బయ్య, శ్రీ చైతన్య హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

: ముద్దాయిలకు కౌన్సిలింగ్ ముద్దనూరు మండల పరిధిలో గత రెండు రోజుల క్రితం జరిగిన ఘర్షణలో భాగంగా ముద్దాయిలకు సోమవారం ఎస్సై మోయిద్దీన్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే గ్రామాల అభివృద్ధి కే కాకుండా కుటుంబాలు కూడా అభివృద్ధికి అవరోధాలు ఏర్పడవచ్చుని సమన్వయంతో మెలగాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో ని నిబంధనగా అనుకూలంగా వ్యవహరిస్తూ వారి కుటుంబాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆలోచించుకొని ముందుకు అడుగు వేయాలని అన్నారు.

## వాహనదారులకు రికార్డులు తప్పనిసరి



ప్రజాభూమి, పులివెందుల

వాహనదారులకు రికార్డులు తప్పనిసరి అని ఎస్సై నారాయణ అన్నారు సోమవారం ఆయన పట్టణంలోని రింగ్ రోడ్ తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేట ప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు వాహనంలో ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

## వీర జవాన్లకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటి?

**అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘసేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి**

ప్రజాభూమి శ్రీకాకుళం



దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలకు వెనుకాడని వీర జవాన్లకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాదాన్యత ఏమిటని అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘసేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి అన్నారు. ఈ విషయం సోమవారం మీడియాకు తెలిపారు. ఎండ, వాన, కరుడుగట్టిన చలికి ఏదు రోడ్డి సరిహద్దు ప్రాంతాలైన కొండ చర్య, అటవీ, నదీ పరివాహక దేశ సరిహద్దు ప్రాంతాల్లో పహారా కాస్తున్న సైనికులకు, ప్రభుత్వాలు గౌరవిస్తున్న తీరు ఏమిటని ఆమె అన్నారు. పదవి విరమణ చేసిన అనంతరం వారికి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎంత మేరకు ఉద్యోగాలు కల్పిస్తున్నరని ఆమె అడిగారు. సైనికుల సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, ఎయిర్పోర్ట్, షిపయార్డ్, పెట్రోల్యం వంటి సంస్థలలో నున్న భద్రతా దలాలకు చెందిన ఉద్యోగాలన్ని మాజీ సైనికులకు కేటాయించే ప్రతి పాధనను కేంద్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలించా లని ఆమె కోరారు. పదవి విరమన చేసిన సైనికులకు ఐదు ఎకరాలు వరకు ప్రభుత్వ మిగులు భూములు ఇచ్చే వారని,ప్రస్తుతం వారికి ఎకరా భూమి కూడా ఇవ్వకపోవడం ఏమిటని డాక్టర్ గుణవతి ప్రశ్నించారు. దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న జై జవాన్, తన రక్తం నీరు గా మార్చి దేశప్రజలకుఅన్నం పెడుతున్న జై కిసాన్ కు సమాజంలో సముచిత స్థానం కల్పించక పోవటం పట్ల ఆమె విచారం వ్యక్తపరిచారు. మహోన్నత సేవాభావం కలిగిన వీరికి దేశంలో నున్న విశ్వ విద్యా లయాలు,స్వచ్ఛంద సేవా సంస్థలు డాక్టరేట్లు, ఇతర సేవా అవార్డులు ఎందుకు సంఘసేవకులుగా గుర్తించి వారికి అవార్డులు బహుకరిం చటం లేదని ఆమె నిలదీశారు. వేతనాల కోసం పనిచేసే మధ్యతరగతి ఉద్యోగులకు సంఘ సేవా అవార్డులను ఏ ప్రాతిపాధికపై ఇస్తున్నారో ,సివిల్ కాండక్టు కోడ్ లో నున్న 26 నిబంధనలను ఉల్లంఘించి సంఘసేవా పురస్కారాలను తీసు కుంటు న్నారో, ప్రభుత్వానికి వివరణ ఇవ్వవలసి ఉందని ఆమె గుర్తు చేశారు. సేవా పురస్కారాలు దక్కవ లసింది ప్రైవేట్ డాక్టర్లకు,లాయర్లకు,జర్నలిస్టులకు, రైతులకు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మాజీ సైనికులకు దక్క వలసిన అవార్డులు దారి మల్లటం పట్ల ఆమె ఆ వేదన వ్యక్త పరిచారు. సివిల్ కాండక్టు కోడ్ పై ఉద్యోగులకు అధికారులు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందని డాక్టర్ గుణవతి గుర్తు చేశారు.

## కచేరిపేట లో యుటిఎఫ్ టీచర్స్ హోం ప్రక్కన బ్రాందీ షాపు తొలగించాలి

### -కలెక్టరేట్ గ్రీవెన్స్ లో ప్రజా సంఘాల వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ 37వ డివిజన్ కచేరి పేట లో గల యుటిఎఫ్ టీచర్స్ రూమ్ ప్రక్కన భారీగా ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును తొలగించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నగర అధ్యక్షురాలు జి భూలక్ష్మి మాట్లాడుతూ కచేరేపేట నుండి అనేకమంది మహిళలు వివిధ ప్రాంతాలకు ఇండ్లలో పనిచేసుకోవడానికి వెళుతుంటామని , అక్కడ బ్రాందీ షాపు వల్ల మద్యం సేవించిన వారితో చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తాగిన వారు వాహనాలు రోడ్డుకి అడ్డంగా పెట్టి, మహిళలకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారని తెలిపారు. తక్షణమే బ్రాందీ షాపు ఆ ప్రాంతం నుండి తొలగించాలని కోరుతున్నామన్నారు. సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ గతంలో ఎక్సైజ్ అధికారులు నూతన పాలసీ వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో బ్రాందీ షాపు లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన సంగతిని జాయింట్ కలెక్టర్ కు గుర్తు చేశారు. యుటిఎఫ్ హోమ్ లో వివిధ ప్రజాసంఘాల సభలు, సమావేశాలు, సదస్సులు నిరంతరం జరుగుతూ ఉంటాయని బ్రాందీ షాపు వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మహిళా ఉపాధ్యాయులు వాహనం యూటీఎఫ్ లో ఉంచుకొని బస్సులో ఇతర ప్రాంతాలకు వెళుతూ మరల వస్తూ ఉంటారని ఈ బ్రాందీ షాప్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మద్యం సేవించిన వారు యుటిఎఫ్ గేటు ముందు మూత్ర విసర్జన చేయడం, దుర్భాషలాడడం, వాచ్ మెన్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి బ్రాందీ షాప్ ను తొలగించాలని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో ఎక్సైజ్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మేన సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కాకినాడ జిల్లా ఎస్పీకి అపోలో కృతజ్ఞతలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అవయవాల రవాణాలో కోరిన వెంటనే గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రాణదానానికి సహకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు అపోలో ఆసుపత్రి అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. విక్రాంత్ పాటిల్ ను అపోలో హాస్పిటల్స్, కాకినాడ సీఈఓ ఐ వి రమణ, డిజిఎం జి వి ఆర్ మూర్తి కాకినాడ అపోలో హాస్పిటల్స్ ప్రముఖ అబ్డోమినల్ ఆర్గాన్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ డా. జి వి రావు, కిడ్నీ స్పెషలిస్ట్ డా. సి హెచ్ అనిల్ కుమార్, ట్రాన్స్ప్లాంట్ మత్తుడాక్టర్ డా. ప్రగాఢ నాగేశ్వరరావు,యూరోలాజిస్ట్ డా. సి హెచ్ కరుణాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొమెంటో అందజేశారు. మూడు సార్లు జరిగిన ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు అమర్చిన పేషెంట్స్ అందరు బాగా కోలుకున్నారని తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయాలనీ ఎస్పీ అపోలో హాస్పిటల్స్ డాక్టర్లను యాజమాన్యాన్ని కోరగా అపోలో యాజ మాన్యం సమ్మతి తెలిపింది. త్వరలో ఆరోగ్య శిబిరం నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తామని ఎస్పి ఆఫీస్ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కోటేశ్వరరావు తెలిపారు.

## 2 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని 108 ఉద్యోగుల వినతి

**అరబిందో యాజమాన్యం ఎగ్గొట్టిన ఇంక్రిమెంట్లు తక్షణం చెల్లించాలని డిమాండ్**
**దశలవారి పోరాటానికి సిద్ధపడుతున్న ఉద్యోగులు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



108 ఉద్యోగులకు బకాయి పెట్టిన ఆగస్టు, సెప్టెంబర్ వేతనాలు తక్షణం చెల్లించాలని, అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ యాజమాన్యం నాలుగేళ్ల బకాయి పెట్టిన ఇంక్రిమెంట్లు ప్రతి ఉద్యోగికి 40 శాతం తక్షణం చెల్లించాలని కోరుతూ 108 ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీఎంహెచ్ఓ నరసింహ నాయక్, ఎన్టీఆర్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ రాధాకృష్ణ, అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ జిల్లా మేనేజర్ అవినాష్ గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి. నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాం మాట్లాడుతూ,అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ఏమ్స్ సంస్థ నెలల తరబడి 108 ఉద్యోగులకు వేతనాలు బకాయి పెట్టడం వల్ల కుటుంబాలలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని, అప్పులకు ఈ.ఎం.ఐలు, ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం అప్పులు కూడా పుట్టడం లేదని లక్షణం రెండు నెలల వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరబిందో యాజమాన్యం 108 నిర్వహణ బాధ్యతలు స్వీకరించి ఐదేళ్లలో ఒక సంవత్సరం మాత్రమే ఇంక్రిమెంట్ చెల్లించిందని, మిగిలిన నాలుగు సంవత్సరాలకు ఒక రూపాయి కూడా ఉద్యోగికి చెల్లించలేదని, తక్షణం ప్రతి ఉద్యోగికి బకాయి ఉన్న నాలుగు సంవత్సరాలు ఇంక్రిమెంటు 40% వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. యాజమాన్యం చెల్లించాల్సిన పిఎఫ్ వాటా కూడా ఉద్యోగ వేతనంనుండే మినహాయించుకుంటున్నారని, సరిపడా ఉద్యోగులు లేక సెలవులు కూడా మంజూరు చేయడంలేదని, వాహనాలు మరమ్మత్తులు తీవ్ర స్థాయికి చేరుకున్నాయని, తక్షణం 108 ఎమర్జెన్సీ సర్వీస్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకుని పరిష్కరించాలని కోరుతూ దశలవారి ఆందోళన పోరాటాలకు ఉద్యోగులందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, జిల్లా కోశాధికారి వరప్రసాద్, మరియు 108 ఉద్యోగులు పాల్గొన్నారు.



## ముద్దాయిలకు కౌన్సిలింగ్

ప్రజాభూమి ముద్దనూరు

ముద్దనూరు మండల పరిధిలో గత రెండు రోజుల క్రితం జరిగిన ఘర్షణలో భాగంగా ముద్దాయిలకు సోమవారం ఎస్సై మోయిద్దీన్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే గ్రామాల అభివృద్ధి కే కాకుండా కుటుంబాలు కూడా అభివృద్ధికి అవరోధాలు ఏర్పడవచ్చుని సమన్వయంతో మెలగాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో ని నిబంధనగా అనుకూలంగా వ్యవహరిస్తూ వారి కుటుంబాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఆలోచించుకొని ముందుకు అడుగు వేయాలని అన్నారు.

## విద్యార్థి దస్తగిరిమ్మ మృతికి కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని కొవ్వొత్తుల నిరసన ర్యాలీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:





బద్వేల్ పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతున్న మైనర్ బాలిక దస్తగిరమ్మపై అమానుషంగా పెట్రోల్ పోసి కాల్చి చంపిన నిందితుడు విగ్నేష్ ని కఠినంగా శిక్షించాలని సోమవారం పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్టిసి బస్టాండ్ ఆవరణ వరకు మదర్ థెరిసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ ప్రగతి శ్రీనివాస్, శ్రీరామసాయి సేవా సమితి చైర్మన్ కాటసాని వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన నిరసన ర్యాలీ కి సంఘీభావం తెలిపిన ఉపాధ్యాయ సంఘం నేతలు పిల్లి రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, కేశవులు, మాజీ సైనికులు కెప్టెన్ రాముడు, మాజీ సైనికులు, మహిళ శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి సూపర్వైజర్ లక్ష్మీదేవి, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గంగన్న, ఫణిరావు, ముత్యాల ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు భైరవ ప్రసాద్, మస్తాన్, పాత్రికేయులు పి. గురివిరెడ్డి, శ్రీకాంత్, బాలస్వామి, ఓబయ్య, తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దస్తగిరమ్మ ను మరణానికి కారణమైన నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఆ శిక్షవల్ల ఏ ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా మళ్లీ ఇటువంటి కార్యక్రమాలు పునరావతం కాకుండా చూడాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్షలు పడితేనే తప్పు చేయాలన్న వణుకు పుడుతుందని పేర్కొన్నారు. ఆడపిల్లలను చదివించాలంటే తల్లిదండ్రులు భయాందోళనకు చెందుతున్నారన్నారు. తెలంగాణలో జరిగిన ఎన్కౌంటర్ ఏపీలో జరిగినప్పుడే ఇలాంటి ఘటనలు మరల జరగమని వారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలపై దృష్టి పెట్టి వారు ఏం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారు అనే విషయాలపై ఆరా తీసినప్పుడే ఇలాంటి ఘటనలు జరగవన్నారు. అన్ని కేసులను పక్కనపెట్టి స్పెషల్ కోర్ట్ ఏర్పాటు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి, మహిళలు, ప్రజా సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, మాజీ సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తుల నిరసన తెలియజేశారు.

## కొమరం భీం, ఎస్.ఆర్. శంకరన్‌ల జయంతి వేడుకలను జయప్రదం చేయండి



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ఆదివాసి యోధుడు కొమరం భీమ్, ఆదివాసి ఆత్మబంధు ఎస్ ఆర్ శంకరన్ ( రిటైర్డ్ ఐఏఎస్ అధికారి) ల జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా చైర్మన్ మొడియం శ్రీనివాసరావు కోరారు. మండలంలోని కోయంకంపాలెంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొడియం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి కోట రామచంద్రపురం ఐటీడీఏ సమావేశం మందిరంలో కొమరం భీమ్, ఎస్.ఆర్.శంకరన్ ల జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు చెప్పారు.ఆదివాసిల స్వేచ్ఛ కొరకు జల్, జంగిల్, జమీన్ నినాదంతో కొమరం భీం పోరాడి ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తు చేశారు. ఎస్సార్ శంకరన్ లాంటి ఐఏఎస్ అధికారులు ఐటిడిఎ లను ఏర్పాటు చేసి టీఎస్పీ నిధులను కేటాయించడం ద్వారా ఆదివాసిల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. రేపు జరగబోయే కార్యక్రమంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం సాధన కొరకు కార్యచరణ రూపొందిం చ బడుతుందని తెలిపారు. ఏజెన్సీలోని అన్ని సంఘాల ఆదివాసీ నాయకులు, గిరిజన విద్యా వంతులు, యువతి యువకులు, నిరుద్యోగులు తప్పక హాజరు కావాలని కోరారు.ఈ సమావేశం లో ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం శ్రీనివాసరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ బుట్టాయిగూడెం మండలసహాయ కార్యదర్శి పూసం శ్రీను, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు



ప్రజాభూమి, వేలేరుపాడు

ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ విడుదల చేసిన పది లక్షల రూపాయల సిసి రహదారులకు సర్పంచ్ పిట్టా ప్రసాద్, కూటమి నాయకులు శంకుస్థాపనలు చేశారు. ఈ నిధులు మండలంలోని పోలవరం ముంపులో లేని మేడేపల్లి ,రామవరం గ్రామపంచాయతీలలో రహదారుల అభివృద్ధికి కేటాయించినట్లు టిడిపి మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ విధంగా ఇప్పటికే అనేక రహదారులు మరమ్మతులు, నూతన రహదారుల నిర్మాణాలు ప్రారంభ మయ్యాయని, అందులో భాగంగానే మన పార్లమెంటు సభ్యులు వేలేరుపాడు మండలానికి పది లక్షల రూపాయలు కేటాయించినట్లు అశోక్ తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కూటమి నాయకులు కట్టం రాంబాబు, చాపర్ల శ్రీనివాసు, వేచినేని సంజయ్, బత్తుల శివరామకృష్ణ, త్రిమూర్తులు, సలీం, సర్పంచ్ పిట్ట ప్రసాదు, సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, ఎంపీటీసీ సోయం చంద్రరావు, జడ్పిటిసి రామలక్ష్మి, ఎంపీడీవో శ్రీహరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ నిరుపేద కుటుంబాలకు ఏ ఎస్ డి ఎస్ నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజాభూమి, వి.ఆర్.పురం

స్థానిక రేకపల్లి ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయం వద్ద విఆర్ పురం గ్రామంలోని బీసీ కాలనీ లోని 81 నిరుపేద కుటుంబాలకు, ఏ ఎస్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను సోమవారం స్థానిక తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో శశిభూషణ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. అదేవిధంగా ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ, రేఖపల్లి వారి ఆధ్వర్యంలో మండలంలోని వి.ఆర్.పురం బీ.సి.కాలనీ నందు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమమును నిర్వహించి, మురుగు కాల్వలు, చేతి పంపుల వద్ద శ్రమదానం ద్వారా పరిశుభ్రం చేసారు. ఈ సందర్భంగా ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ వ్యవస్థాపక అధినేత వి గాంధిబాబు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ ప్రాంతంలో వరదల సమయంలో జీవనోపాధి లేకపోవడం, వరదలు తగ్గిన తర్వాత అధిక వర్షాలు వలన సీజనల్ వ్యాధులు రావడం పరిశుభ్రంగా ఉండకపోవడం వలన అంటు వ్యాధులు ప్రభాలుతున్నాయి. అందువలన కాలనీ వాసులు పరిసరాలను పరిశుభ్రత చేసినందులకు పది కేజీల బియ్యం, మూడు కేజీల కందిపప్పు, బెడ్ షీట్స్, టవల్స్, దుప్పట్లును ఒక కిట్ గా చేసి మొత్తం 81 కుటుంబాలకు 81 కిట్లను అందించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని కమ్యునీటి కష్టాలను అర్థం చేసుకుని గాంధిబాబు, వ్యవస్థాపక అధినేత బాధితులకు ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్నారు, రూ.1200/- విలువజేసే కిట్ ను 81 కుటుంబాలకి అందజేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్.పి.డి.ఒ, ఎ ఎస్. డి. ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం ఎస్సై దుర్గా మహేశ్వరరావు



ప్రజాభూమి, బుట్టాయగూడెం .

పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు స్ఫూర్తి దాయ కమైనవని బుట్టాయగూడెం ఎస్ఐ దుర్గా మహేశ్వర రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఎస్సై దుర్గ మహేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీసు సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గా మహేశ్వర రావు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు చేసిన త్యాగాలు విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అన్నారు. విధుల నిర్వహణలో సమాజం కోసం తమ సర్వసం అర్పించిన పోలీసులకు గౌరవం వందనం అన్నారు. మన నేటి కోసం తమ రేపటిని త్యాగం చేసి,ప్రజల ధన,మాన, ప్రాణ సంరక్షణ కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రజల ధన, మాన ,ప్రాణరక్షణకు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడానికి ప్రతి ఏడాదితో అక్టోబర్ 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఆటో యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఏపీని ఆదుకోండి

### - పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ మహేష్ కుమార్

ప్రజాభూమి, ఏలూరు



రాష్ట్ర విభజన అనంతర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఏపీకి ప్రత్యేకంగా సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ కు ఏలూరు ఎంపీ, ఇంధనం మరియు సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో సోమవారం పెట్రోలియం కార్యదర్శిని కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతిపత్రం అందజేసి, పరిస్థితిని వివరించారు. అలాగే ఏపీలో ఇంధనం మరియు సహజవాయువు శాఖ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా నిధులు విడుదల చేయడంలో ప్రాధాన్యత కల్పించాలని విన్నవించారు. వివరించిన సమస్యలను సావధానంగా విన్న పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ సానుకూలంగా స్పందించారు. నిధులు విడుదల చేయడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని పంకజ్ జైన్ హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను మరిచిపోకూడదు

ప్రజాభూమి,టి.నరసాపురం.



విధి నిర్వహణలో ఆశువులు భాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను మర్చిపోకూడదని ఎస్సై జయ బాబు అన్నారు సోమవారం పోలీస్ అమర వీరుల సంస్కరణ దినోత్సవాలు సంద ర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద అమరవీరులకు నివాళులర్పించి సిబ్బంది పాఠశాలల విద్యార్థిని విద్యా ర్థులతో కలసి పోలీస్ స్టేషన్ నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటర్లో మానవహారంగా ఏర్పడి అమరవీరులకు జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో మమేకమై ఉంటారని పోలీసులకు సహకరిస్తే ఎటువంటి సమస్యలు నైనా పరిష్కారం ఉంటుందని అన్నారు అమరవీరుల త్యాగాలను మరిచిపోకుండా పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది విజన్ స్కూల్ సాయి సూర్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా భూమి ప్రత్తిపాడు



జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సమావేశం సోమవారం సాయంత్రం ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ యూనియన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షులుగా మానూరి గంగరాజు, ఆడారి శ్రీధర్,ఎండి అధికార్,ప్రతి శ్రీనివాసరావు,అధ్యక్షులుగా దాకారపు కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా తుమ్మల సుబ్బు, ఉపాధ్యక్షులుగా ఎస్.మల్లిఖార్జునరావు,గునపర్తి అపురూప్,కోశాధికారిగా నక్కా నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శిగా సామన గణేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దాడిశెట్టి అయ్యప్ప స్వామి,కార్యవర్గ సభ్యులుగా దాడిశెట్టి వీరబాబు,బోడసింగి నానాజీ,షేక్ సలీం,కీర్తి వివేక్,దాసరి కృపానందం,యనమల జ్యోతిబాబు,బూతుకూరి బాలకృష్ణ,తిరునగరి కృష్ణ,తాతాజీలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు అభినందించారు.జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు,ఏలేశ్వరం,శంఖవరం, రౌతులపూడి,కిర్లంపూడి మండలాల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సత్యదీక్ష ప్రచారకర్త కృష్ణబాబు ఆధ్వర్యంలో సత్య దీక్ష వస్త్రాలు,పూజా సామాగ్రి పంపిణీ

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఈవో రామ చంద్రమోహన్, దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్,పాలక మండల సభ్యుల ఆదేశాల మేరకు సత్యదీక్ష తీసుకునే భక్తులకి దీక్ష వస్త్రాలు, స్వామి వారి మాల,ఫోటో,పూజా విధానం పుస్తకాలు ధర్మవరం,తొలి తిరుపతి,సోమరాయణం పేట,ప్రత్తిపాడు,వేలంక, చెందుర్తి,గౌరీంపేట,పోతులూరు గ్రామాల్లో భక్తులకి అందజేశామని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు తెలిపారు.సత్యదీక్ష జీవితంలో ఒక్కసారైనా ధరించాలని గ్రామ గ్రామాన భక్తులకి ప్రచారం ద్వారా సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు తెలియజేశారు.సత్యదీక్ష ధరించడం వల్ల బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల పూజ చేసిన ఫలితం దక్కుతుందని కృష్ణబాలు తెలిపారు.పవిత్రమైన కార్తీకమాసంలో స్వామి వారి గిరి ప్రదక్షిణ,తెప్పోత్సవం చూసే భాగ్యం కలుగుతాడని కృష్ణబాబు భక్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సింగిలిదేవి సత్తిరాజు, మాచవరపు వీరభద్రరావు, దొడ్డిపట్ల వరలక్ష్మి,తంగేళ్ల రాంబాబు,నల్లమల సూర్యకుమారి,సింగిలిదేవి వీర వెంకట అనంతలక్ష్మి,వెంకట దుర్గఅనూష తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ ఈ సోమవారం గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ యిప్పర్ల బాబురావు (బాబ్జి) జ్ఞాపకార్థం వారి కుమారుడు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి యిప్పర్ల సురేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహ వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి సుధీర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామని ఈ సోమవారం యిప్పర్ల సురేష్ ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, దాపర్తి సీతారామయ్య,గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కేతిన వెంకన్న చౌదరి (బాబి) విప్పర్ల వీర్రాజు, సుంకపల్లి రమేష్, ఉప్పలపాట్టి గోపాల్, బోళ్ల సతీష్, అక్కిన ధర్మరాజు, వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలు అధైర్య పడొద్దు అండగా మేమున్నాం



ప్రజాభూమి,వి.ఆర్.పురం

వైసిపి కార్యకర్తలు ఎటువంటి సమస్యలు ఎదురైనా అధైర్య పడద్దని కార్యకర్తలకు అండగా మేము ఉన్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండల కేంద్రం రేకపల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పట్టేల సీతయ్య మృతి చెందగా, నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ మాదిరెడ్డి సత్తిబాబు, మాచర్ల గంగయ్య, వైస్ మండల ప్రెసిడెంట్ చిక్కాల బాలు, జే సి ఎస్ మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, ముత్యాల గౌతమ్, వెంగళరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా ప్రశంస పత్రం పొందిన బి వెంకటేశ్వరావు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

చెప్పిన పని చెప్పినట్టు చేయడమే కాకుండా సామాన్యులకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం మంచి మార్గమని జిల్లా కలెక్టర్ సెల్వి అన్నారు.పోలీసు ప్రధాన కార్యాలయం పోలీస్ పేరెడ్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు. ఆమె అభినందించారు. అభినందించిన వాళ్ళలో ఉన్నతాధికారులు సహోద్యోగులు తదితరులు ఉన్నారు.

## పల్లె పండుగలో భాగంగా జగ్గంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి జగ్గంపేట

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగాజగ్గంపేటఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ,జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ద్వమా పిడి అడపా వెంకటలక్ష్మిల తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.తొలుత జగ్గంపేట గ్రామం సచివాలయం2, సచివాలయం 1, సచివాలయం 3 లలో నిర్మించినున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం సీతానగరం, గొల్లలగుంట గ్రామాలలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు,డ్రైన్ నకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట పంచాయతీ పరిధిలో మూడు కోట్ల 28 లక్షల పనులు ప్రారంభిస్తున్నామని రెండో సచివాలయం కు ఒక కోటి 33 లక్షలు, ఒకటవ సచివాలయం కు 40 లక్షలు, మూడవ సచివాలయం కు 65 లక్షలు ఈ పంచాయతీ లో గల సీతానగరం గ్రామానికి 70 లక్షలు 5వ సచివాలయంలో గల కాపు కళ్యాణ మండపం నుండి జగన్ కాలనీకి 80 లక్షలతో రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట లో 35 లక్షల తోనూ పనులు ప్రారంభిస్తున్నామని జగ్గంపేట పంచాయతీకి డ్రైన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి చేయడానికి 12 కోట్ల రూపాయలు కావాలని ఎస్టిమేట్స్ పంపించడం జరిగిందని కానీ డ్రైన్లు కు ఇంకా సాంక్షన్లు ఇవ్వడం లేదని పిడి వెంకటలక్ష్మి అన్నారు. కలెక్టర్ తొందరలోనే ఇస్తామన్నారు అని అన్నారు. జగ్గంపేట గ్రామానికి ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు, వాడుకోవడానికి నీళ్లు వేర్వేరుగా రెండు కులాల ద్వారా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటికి 2 కులాయి కలెక్షన్లు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ప్రజల అవసరాలు తీర్చేందుకే ఈ పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, అత్తులూరి నాగబాబు, వేములకొండ జోగారావు, బచ్చల సుధీర్, బస్వా చినబాబు, బుర్రి సత్తిబాబు, పిలా మహేష్, నాండ్ల చిరంజీవి, సూరంపాలెం బాలు, పంచాయతీరాజ్ డిఇ, జేఈ ఉమాశంకర్, నారాయణమూర్తి ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏపీవో, సిడిపిఓ పూర్ణిమ అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రా శబరిమలై కు పోటెత్తిన అయ్యప్ప భక్తులు.

ప్రజాభూమి శంఖవరం :



ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో సిద్దివారిపాలెంలో శబరిగిరి మాదిరి సహజసిద్ధమైన కొండల్లో నిర్మించిన అయ్యప్ప ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మాలధారణ చేసిన భక్తులు అధిక సంఖ్యలో ఆంధ్రా శబరిమలైకు వచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకుంటున్నారు. కార్తీక మాసం నుండి మకర సంక్రాంతి వరకు ఈ ప్రాంతం భక్తులతో కోలాహలంగా కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇక్కడకు వచ్చే భక్తులకు పచ్చని పంట పొలాలు, ఎత్తైన కొండలు, లోయలు వేళంగి సమీపంలోని మల్లికార్జున స్వామి లొద్దిలో స్వచ్ఛమైన జల ధారలు ఆహ్లాదకర వాతావరణం కనబడుతుంది. ఆంధ్రా శబరిమలై ఆలయ ధర్మకర్త కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న భక్తులకు మనస్సు పరిపక్వత చెందుతుందని 41 రోజులు సర్వం త్యజించి స్వామి ఆలోచనలతో లీనమవ్వడంతో ప్రశాంతత చేకూరుతుందని అన్నారు.

## శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా హరినాథ్

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షుడుగా కేలంగి హరినాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక ఆదివారం జరిగింది. ఉప అధ్యక్షుడిగా యండమూరి వెంకట్రావు (బాబి), కార్యదర్శిగా శివ గణేష్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేలంగి హరినాథ్ కు పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపి, పూలమాల వేసి, శాలువా కప్పి సన్మానించారు. కేలంగి హరినాథ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు శ్రమిస్తానని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా సహకారంతో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు మంజూరుకు కృషి చేస్తానని, మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేలంగి దొరబాబు, గొర్ల నాగేశ్వరరావు, జక్కల నాగ సత్య నారా యణ, బొట్ల లోవరాజు, పులి రాధాకృష్ణ,, కోలా చంద్రరావు, దాసరి శ్రీని వాసు, బైరా రామారావు, సగిరెడ్డి గోవిందరావు, నక్క నాగేశ్వరరావు, నక్క శ్రీనివాసు, అపురూపు, బత్తెన తాతాజీ, పర్వత రామకృష్ణ, రమణ, కృష్ణ, ఈగల రవి, సూర్య, తదితరులు పాల్గొన్నారు

## గొల్లప్రోలు లో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు లోని రంగప్ప చెరువు వీధిలో గల ఆర్ సి ఎం చర్చి ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సెయింట్ విన్సెంట్ డిపాల్ సొసైటీ ఆధ్వర్యంలో పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ సెంటర్ సౌజన్యంతో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో షుగరు ,బిపి ,కళ్ళు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు 40 మంది రోగులకు క్రిస్టియన్ మెడికల్ ఆసుపత్రి నందు ఆపరేషన్లు నిర్వహిస్తామని మెడికల్ ఆఫీసర్ వెంకటరత్నం తెలిపారు. చర్చి ఫాదర్ జేమ్స్ బాను మాట్లాడుతూ క్రిస్టియన్ మెడికల్ సెంటర్ వారు నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం సి ఆసుపత్రి బృందం ,ఎస్ ఎస్ వి పి అధ్యక్షులు కాకాడ డేవిడ్ రాజు, డి రఘు పాల్గొన్నారు.

## పశు మాంసం స్వాధీనం

### -ఆటో సీజ్ - ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాభూమి,గొల్లప్రోలు



గోవులను వధించి పశు మాంసాన్ని తరలిస్తున్న ఆటోను ఆదివారం గొల్లప్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల పరిశీలిస్తే... కొంతమంది వ్యక్తులు ఆటోలో పశు మాంసాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు నిఘా పెట్టిన పోలీసులు మండల పరిధి కొత్త వజ్ర కూటం గ్రామ సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆటో పై దాడి చేశారు. వాహనాన్ని తనిఖీ చేయగా 2 వందల కేజీలకు పైగా పశు మాంసం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆటోను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గోమాంసాన్ని రవాణా చేస్తున్న చెందుర్తి గ్రామానికి చెందిన కట్టమూరు ప్రసన్నకుమార్ (జగన్), దొండపాటి అప్పారావు,కాకాడ ఉదయ్ కుమార్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఆటోలో ఉన్న మాంసాన్ని ధ్వంసం చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.గడచిన కొంతకాలంగా పిఠాపురం పట్టణానికి చెందిన డాన్ ఆధ్వర్యంలో చందుర్తి పరిసర ప్రాంతాల్లో గోవధ జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

## యనమల దివ్య ప్రగతి నిచ్చెనలు

### - ఊరూరా అభివృద్ధి పనుల జోరు పల్లె పండుగలో యనమల రాజేష్

ప్రజా భూమి తుని



తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్ని గ్రామాలకు సుమ న్యాయం చేస్తున్నారు. రాజకీయ వివక్షత లేకుండా ఎన్ఆర్జీఎస్ నిధులు అన్ని గ్రామాలకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులకు ఊతం ఇచ్చారు. ఈనేపథ్యంలో పల్లె పండుగ పేరుతో తొండంగి మండలంలో సీనియర్ నేత యనమల రాజేష్ కూటమి నేతలతో కలిసి అభివృద్ధి పనులకు శుభారంభం చేస్తున్నారు.ఇందులోభాగంగా ఇవాళ కోదాడ గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన యనమల రాజేష్.. ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజా అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నారు ఈకార్యక్రమంలో జిల్లా మత్స్య కారుల సంఘం అధ్యక్షుడు కోడా వెంకటరమణ,మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు, సీనియర్ నేతలు కొయ్యా కేశవ్,మండల తెలుగు యువత అధ్యక్షుడు బంటుపల్లి అన్వేష్ బూర్తి సింహాచలం, నొక్కు వెంకటేష్,అరిగెల నర్సింహమూర్తి,తదితరులు పాల్గొన్నారు

# చెడు తెస్తే చోటు ఉండదు

## శ్రేణులకు యనమల స్ట్రాంగ్ వార్నింగ్

ప్రజా భూమి తుని



తప్పు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని పార్టీకి చెడు చేస్తే ఎంతటి వారినైనా వదులుకోవడానికి వెనకాడబోనని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పునరుద్ఘాటించారు. తుని మండలం తేటగుంట లోని క్యాంప్ కార్యాలయంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్ష సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల రామకృష్ణుడు.. పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో కష్టపడి నిస్వార్ధ సేవలను అందించిన కార్యకర్తల సేవలను గుర్తించామని, అలాంటివారికి సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చిన యనమల ఇదే సమయంలో అరాచకాలు అక్రమాలు పాల్పడితే మాత్రం సహించేది లేదన్నారు. అందరి సంక్షేమం చూసుకోవలసిన బాధ్యత తనపై ఉందని అలాగే ప్రతి పదకంలోనూ ప్రజాభాగ్యస్వామ్యం తప్పనిసరి అన్నారు. మంచి మార్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్న యనమల తప్పు చేస్తే మాత్రం ఎంతటి వారినైనా ఊరుకునేదీ లేదన్నారు. అధికారపక్షంలో ఉన్న సమయంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ప్రజల ఆదరాభిమానాలు పొందాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో జరిగే పొరపాట్లు వల్ల పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, ఇలాంటి వారిపై ఓ కన్నేసి ఉంచుతామన్నారు. ప్రజలు స్వేచ్ఛ యుత వాతావరణంలో జీవనం సాగించాలని, అందుకు అందరూ సహకరించాలన్నారు. ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉండాలని సూచించిన ఆయన నియోజవర్గంలో మద్యం పాలసీ విధానం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎవరైనా ప్రభుత్వ లైసెన్స్ ద్వారా నిబంధనలకు లోబడి తమ వ్యాపార కార్యకలాపాలు సాగించాలని, అధికారాన్ని ఎరచూపి అక్రమాలకు పాల్పడితే మాత్రం దండన తప్పదని యనమల పదేపదే హెచ్చరించారు తప్పు చేస్తే అధికారపక్షమైన విపక్షమైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు నియోజవర్గ అభివృద్ధికి నిధుల కొరత ఉండబోదని, ఎలాంటి రాజకీయ వివక్షత చూపకుండా నిధులు కేటాయింపులో సమ న్యాయం చేస్తున్నామని ఇందుకు అనుకూలంగా ఎన్ఆర్జీఎస్ నిధులను కేటాయించడం జరిగిందన్నారు. పారిశ్రామిక ప్రగతి సాధించవలసిన అవసరం ఉందని పారిశ్రామికీకరణ వల్ల యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, ఎర్ర వేణుగోపాల్ రాయుడు, యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ , కుసుమంచి శోభారాణి సత్యనారాయణ చోడిశెట్టి గణేష్, తదితరులు పాల్గొన్నారు

## శాసన మండలి ఎన్నికల్లో జయభేరి

### కూటమి నేతలకు యనమల మార్గనిర్దేశం





ప్రజా భూమి తుని

వచ్చే శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో కూటమి జయకేతనం ఎగుర వేయడం ఖాయమని, కూటమి శ్రేణులందరూ సమిష్టిగా కృషి చేసి తుని నియోజకవర్గం నుంచి భారీ ఆధిక్యతను సాధించాలని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పిలుపు నిచ్చారు.ఇవాళ తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో తునినియోజకవర్గ భాగస్వామ్య పక్ష నాయకుల సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుహాజరైయ్యారు..తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ నేతలు ఎర్రా వేణుగోపాల రాయుడు,పేరాబత్తుల రాజశేఖర్ ,కుసుమంచి శోభారాణి లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో జరిగినఈసమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.త్వరలో పట్టభద్రుల నియోజవర్గానికి జరగనున్న ఎన్నికల దృష్ట్యా అనుచరించాల్సిన వ్యూహంపై బూత్ కమిటీలు,కూటమి నేతలకు పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు దిశానిర్దేశం చేసారు.పట్టభద్రులను ఓటర్లుగా నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన, యువతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తదితర అంశాలపై శ్రేణులకు మార్గ నిర్దేశం చేశారు.కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను యనమల కూటమి సభ్యులకు పరిచయం చేసారు ఈకార్యక్రమంలో కూటమి నాయకులు యనమల రాజేష్ సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి ఇనుగంటి సత్యనారాయణ కుసుమంచి శోభారాణి, వెలుగుల రామకృష్ణ,గాడి రాజు బాబు, అంకంరెడ్డి రమేష్, చొక్కా అప్పారావు, కోడా వెంకటరమణ, చొక్కా కాశీ,రామచంద్ర రాజు,గొర్లి అచ్చియ్య నాయుడు, పెంటకోట భాస్కర సత్యనారాయణ,పరవాడ తాత బాబు,మల్ల గణేష్,కొయ్యా కేశవ్, కొయ్యా సూరిబాబు, యనమల లచ్చబాబు, బెండపూడి నాయుడు,చిటికెల శ్రీనివాసరావు కాతా గోపాలకృష్ణ, గంట్ల చిన్నారావు, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, పప్పు నవీన్,అరిగెల నర్సింహమూర్తి, పెన్మత్స నాగేశ్వరరావు,అప్పన రమేష్ పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...

### - ఎల్ ఓ సి ని సద్వినియోగం చేసుకొండి

### - సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన "పిల్లి" దంపతులు


ప్రజాభూమి,కాకినాడ రూరల్



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలసపాకల లోని తమ నివాసం వద్ద కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ కి బడ్జెట్ పెట్టకపోయినా తమ అభ్యర్థన మేరకు ప్రత్యేక దృష్టిసారించి నియోజక వర్గానికి చెందిన ముగ్గురుకి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారిని చంద్రబాబు ఆదుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కరప మండలానికి చెందిన కొప్పి శెట్టి సూర్య ప్రకాష్ కి రూ. 3లక్షల 803లు, పాలిక వెంకటేష్ కి రూ.20,000లు,రూరల్ మండలం రమణయ్య పేటకి చెందిన కవతవరపు మంగాతాయారు కి రూ. 40,000 లు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు అవ్వడం జరిగిందన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందేముందుగా ఎల్ ఓ సి ద్వారా సీఎం కార్యాలయం నుండి అనుమతి తెచ్చుకుంటే పూర్తి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని దానిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్య శ్రీ వర్తించని రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం హర్షనియమని,నియోజక వర్గంలోని బాధితులను ఆదుకోవడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా సత్తమ్మ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట





ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట శివారు రామవరం వెళ్లే జాతీయ రహదారి పై వెలసి యున్న శ్రీ సత్తెమ్మ అమ్మ వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి తాళ మేళలతో హెూమాలు నిర్వహించి సోమవారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన యర్రా వెంక ట్రావు-రాజ్యలక్ష్మి, వెంకటసోమినాయుడి- విశాలి దంపతుల సహకా రంతో నిర్మించిన ఆలయంలో అమ్మవారి ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు ముత్య వేణు గోపాల కృష్ణ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల క్రితం అమ్మ వారు ఈ ప్రదేశం లో వెలసి యున్నారని అప్పటి నుంచి కూడా అమ్మ వారు ప్రజలను కాపాడుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా గత 3 రోజుల నుంచి భక్తులకు సుమారు 3 వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీను మాట్లాడుతూ అమ్మ వారి అనుగ్రహం అందరికీ ఉండాలని , ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ యువ మోర్చా నాయకులు మిట్ట వంశీకృష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు. దీనిలో భాగంగానే వంశీకృష్ణను జగ్గంపేట నియోజకవర్గం బిజెపి నాయకులు దాట్ల కృష్ణ వర్మ సాలువతో సత్కరించారు.

## రామేశ్వరంపేట గుల్లమెట్ట త్రవ్వకాలపై అధికారులు దాడి



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం రామేశ్వరం పేట శివారు గుల్లమెట్ట ను అనధికారికంగా తవ్వేస్తున్నారని రాజమహేంద్రవరానికి చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేయడంతో మైన్స్ మరియు విజిలెన్స్ మరియు రెవెన్యూ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో రెండు జెసిబి మిషన్లో చీజ్ చేశారు సుమారు మూడు లక్షలు ఫైన్ విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో గండేపల్లి డిప్యూటీ తాసిల్దార్ దివ్యభారతి మరియు సిబ్బంది, మైనింగ్ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు జోహార్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి జగ్గంపేట

పోలీస్ అమరవీరుల దినోత్సవం ఎస్పి విక్రమ్ పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద పూల ందండలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రపంచమంతా నిద్రలో ఉంటే మీరు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎండా వాన సైతం లెక్కచేయకుండా పనిచేసే ప్రజల కోసం జీవించి సమాజ యోగక్షే మాల కోసం తమ ప్రాణాలను సైతం రుణప్రాయంగా విడిచిన త్యాగ మూర్తు లైన పోలీస్ అమరవీరులకు జోహార్లు ను అర్పి స్తున్నామని ఆయన సంతాపం సందేశం అందించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, కుంచె రాజా పాల్గొన్నారు.

## గొల్లలగుంట, సీతానగరం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం గొల్లల గుంట, సీతానగరం గ్రామాల్లో పండగ వాతావరణం లో పల్లె పండగ కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ కూటమి నాయకులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం!



ప్రజాభూమి, రామచంద్రపురం.

మండలపరిదిలో జరిగే వివిధ అభివృద్ధి పనులుపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈమేరకు సోమవారం కాజులూరు మండల పరిషత్ కార్యా లయంలో మండలానికి చెందిన పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీర్ అసిస్టెంట్లు తో మండలం అమలవుతున్న వివిధ కార్య క్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పిఎం సూర్యాగర్ లో భాగంగా ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు మండలంలో అమలవుతున్న ఇళ్ల నిర్మణములు త్వరితగతిన పూర్తి చేసేందుకు కార్యాచరణ తదితర విషయాలు సమావేశంలో చర్చించారు అలాగే సానిటేషన్ , తాగు నీటి సౌకర్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమములపై దిశా నిర్దేశం చేసారు.

# మంత్రి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిందు మాధవి!



ప్రజాభూమి, రామచంద్రపురం.

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాస్ ను ఆయన క్యాంపు కార్యాలయం నందు సోమవారం ఏపీ టిడ్కో సిఎల్టిసి జాస్తి బిందు మాధవి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి అభివాదం చేశారు. మంత్రి సుభాష్ బిందు మాధవికి చిరునవ్వుతో ఆహ్వానం పలికి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఫేజ్ 3 లో ఇంకా మిగిలి ఉన్న ప్లాట్లను పూర్తి చేయించి త్వరలోనే వాటిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. సి ఎల్ టి సి బిందు మాధవి మాట్లాడుతూ టిడ్కో గృహాలలోని సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# సమాజ సేవలో స్వచ్ఛంధ సంస్థలు భాగస్వామ్యం కావాలి -కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కలెక్టరేట్ లో "మదర్ థెరీసా చారిటబుల్ సొసైటి", తాడేపల్లి గూడెం వారీ ఆధ్వర్యంలో 13 మంది దివ్యాంగులకు వినికిడి, ఉపకరణాలు పంపిణి కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగాసోమవారం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ , "మదర్ థెరీసా చారిటబుల్ సొసైటి", స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దివ్యాంగులకి కాలిపార్స్, వినికిడి పరికరాలు తదితరాలు పంపిణి చేసి మరింత మందికి స్ఫూర్తి నివ్వడం జరిగిందన్నారు. ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలలో ప్రజలు కూడా తమవంతుగా భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ముగ్గురు పిల్లలకి 3 జతల వినికిడి ఉపకరణాలు, పది మంది దివ్యాంగులకి 10 జతల కాలిపర్స్, ఒక సిపి చైర్, 9 వాకర్లు , ఒక కృత్రిమ కాలు అందజేయడం జరిగింది. సుమారు రూ.3 లక్షల యాభైవేల ఖరీదైన ఉపకరణాలు అందజేసినట్లుసొసైటీ అధ్యక్షులు వై ఎస్ జే మోజీస్, ఉపాధ్యక్షులు డా వై ఐజక్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, సొసైటీ అధ్యక్షులు వై ఎస్ జే మోజీస్, ఉపాధ్యక్షులు డా వై ఐజక్ లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# జిల్లాలో 113 నీటి యాజమాన్య సంఘాలకు ఎన్నికలు - 40 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ విడుదల - కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలోని 113 నీటి యాజమాన్య సంఘల ఎన్నికలుకు సంబంధించి నోటిఫికేషన్- 1 విడుదల చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ కాడా కమీషనర్, (కమాండ్ ఏరియా దెవలప్మెంట్ ఆధారిటీ)(సిఎడిఎ) విజయవాడ వారు జారీచేసియున్నారని తెలియచేశారు. ఆ మేరకు ఎన్నికలుకు అనుగుణంగా తూర్పు గోదావరి జిల్లాలో పూర్తి షెడ్యూల్ ఈ క్రింది విధముగా జారీచేయడమైనది. సదరు ప్రక్రియ విషయమై ఓటర్ జాబితా సిద్ధం చేయుటకు ప్రతి మండలానికి నీటి వినియోగ దారుల సంఘం (డబ్ల్యు యు ఎ ) పరిధిలో సంబంధిత తహశీల్దారును ఆథరైజ్డ్ అధికారిగా ,ఆయకట్టు వివరములు సరిచూచుటకు సంబంధిత నీటి పారుదల శాఖ తరపున అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమించడం జరిగినదనీ జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. నోటిఫికేషన్- 1 విడుదల ఈ నెల 21 ప్రాదేశిక నియోజకవర్గాలు యొక్క ప్రచురణ -ఈ నెల 31తేది న ప్రాదేశిక నియోజకవర్గాలు అభ్యంతరములు స్వీకరణ నవంబర్ 1. 2 తేది వరకు జరుగుతాయి అన్నారు ప్రాదేశిక నియోజకవర్గాలు అభ్యంతరములుపై నిర్ణయం నవంబర్ 3తేదిన ప్రాదేశిక నియోజకవర్గాలు యొక్క తుది ప్రచురణ అదే రోజునభూ యాజమానుల ఓటరు జాబితా తయారీ నవంబర్ 6తేది నుంచి 10లోగా జరుగుతాయాన్నారు. భూ యాజమానుల ఓటరు జాబితాలపై అభ్యంతరములు స్వీకరణనవంబర్ 11తేది మరియు 12 లోగా స్వీకరిస్తామన్నారు. భూ యాజమానుల ఓటరు జాబితాల అభ్యంతరములుపై నిర్ణయం నవంబర్ 13 తేది న భూ యాజమానులు తుది ఓటరు జాబితా ప్రకటన అదే రోజున ప్రాదేశిక నియోజకవర్గాలు మరియు నీటి యాజమాన్య సంఘలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీల ఎన్నికల ప్రకటన నవంబర్ 20 తేది న ప్రాదేశిక నియోజకవర్గాలు తర్వాత నీటి యాజమాన్య సంఘలు పోలింగ్ తేదీనవంబర్ 21తేది నుంచి 23 తేది వరకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ పోలింగ్ తేది నవంబర్ 24 తేది నుంచి 26 తేది లలో జరుగుతాయిన్నారు. ప్రాజెక్టు కమిటీల పోలింగ్ నవంబర్ 27 తేది నుంచి 29 తేది వరకు జరుగుతాయన్నారు.

# 25 వ తేదీ వరకు డిఎస్ సి శిక్షణ నమోదు ప్రక్రియ పొడిగింపు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ఐటీడీఏ, కె.ఆర్.పురం పరిధిలో గల ఏజెన్సీ మండలాల్లోని మెగా డిఎస్సి కి సన్నద్ధమవుతున్న గిరిజన యువతి యువకులకు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అద్వర్యం లో ఉచితంగా ఇవ్వనున్న వసతితో కూడిన శిక్షణ నమోదు ప్రక్రియను ఈనెల 25 వరకు పొడిగించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ , ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, పి.ధాత్రిరెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన గిరిజన అభ్యర్థులు ఈ నెల 25 లోపు జ్ఞానభూమి పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# మాజీమంత్రి విశ్వరూప్ వ్యాఖ్యలు అర్థరహితం!

## వాలంటీర్ దుర్గాప్రసాద్ హత్యకేసుపై మంత్రి సుభాష్ కీలక వాఖ్యలు.

ప్రజాభూమి, రామచంద్రపురం.



సంచలనం రేపుతున్న వాలంటీర్ అయినవిల్లి దుర్గా ప్రసాద్ హత్య కేసు పై రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు సోమవారం ఆయన రామచంద్రపురంలో కేంపు కార్యాలయంలో స్దానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, గతంలో తన మంత్రి పదవిని అడ్డం పెట్టుకుని దుర్గా ప్రసాద్ హత్య కేసును ముందుకు వెళ్ల నీయలేదని మంత్రి సుభాష్ ఆరోపించారు. హత్యకు గురైన దుర్గా ప్రసాద్ భార్య తన వద్దకు వచ్చి తనకు ఈ కేసులో న్యాయం చేయమని కోరితే నేతాను డి జి పి, ఐ జి లను లకు పిర్యాదు చేశానని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు మాజీ మంత్రి విశ్వ రూప్ దుర్గా ప్రసాద్ మార్డర్ కేసులో తన కుమారుడు శ్రీకాంత్ నిర్దోషిఅని, కోనసీమ అల్లర్ల కేసులో తాను ఏ 1ముద్దాయి అనడం వైసిపీ వాళ్లకు మెదడు సరిగ్గా పని చేయడం లేదనడానికి ఇదొక నిదర్శనం అన్నారు .కోనసీమ అల్లర్ల కేసులో తాను 36వ వ్యక్తినని అది కూడా అప్పటి వైసిపీ ప్రభుత్వం తన పై కేసును కూడా కొట్టి వేసిందని ఈసందర్భంగా మంత్రి సుభాష్ గుర్తు చేసారు హతుడు, మాజీ మంత్రి విశ్వ రూప్ తనయుడు శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడు అందువల్లనే దుర్గా ప్రసాద్ కుమారుడికి సైతం శ్రీకాంత్ పేరు కూడా పెట్టారని ఆయన ఆరోపిం చారు. హత్య జరిగిన వెంటనే శ్రీకాంత్ బాదితరాలుకి లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎదిఏమైనా చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని నిజనిర్ధారణ త్వరలో పోలీసు విచారణలో వెల్లడి ఔతుందని మంత్రి సుభాష్ అన్నారు. తమనేత చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు కక్షసాధింపు లకు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారని దానికి అనుగుణంగానే తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యలులోనే కేవలం 11సీట్లకు పరిమితం మైందని మంత్రి సుభాష్ ఈసందర్భంగా గుర్తు చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసులు త్యాగాలను స్మరణ చేసుకుని రోజు పోలీసు అమర దినోత్సవం

**'మనం కంటి నిండా నిద్ర పోతున్నా మంతే అందుకు కారణం పోలీస్**

**పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా అసువులు బాసిన పోలీసు అమరవీరుల స్మారక స్థూపం కు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్**

**జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుంచి 11 రోజులపాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం.**

**- కలక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేయబడిన అమర వీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ , జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ దేశ సార్వ భౌమాధికారాన్ని, దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పోలీసులు ప్రదర్శించిన త్యాగాలను స్మరించుకునే రోజు అని తెలియజేశారు. పోలీసు శాఖలో ఉద్యోగం స్వీకరించిన నాటి నుండి ప్రమాదకరమైన ఘటనలు ఎదుర్కొంటూ దేనికి కూడా జడవకుండా/ బెదరకుండా విధుల్లో బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దేశ రక్షణలో సైనికులు, సమాజ రక్షణలో పోలీసులు తీసుకున్న ఈ ఉద్యోగ బాధ్యత ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణలో కీలకం అన్నారు. అసువులు బాసిన కూడా వారిని రక్షించే గొప్ప ధైర్యము కలిగినటువంటి పోలీస్ వృత్తి అన్నారు . పోలీసు శాఖలో పని చేసే ప్రతి అధికారి, సిబ్బంది తన కోసం కాకుండా ప్రజల కోసమే పని చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం, మేము ఉన్నాము అనే భరోసా సమాజానికి కలిగేటట్టుగా విధి నిర్వహణలో వారు ఎందరికో సహాయ సహకారాలు అందచేస్తున్న తీరుకి కలక్టర్ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. నరసింహా కిషోర్ మాట్లాడుతూ 1959లో, లద్దాఖ్‌లో ఇండియా చైనా బోర్డర్ వద్ద చైనీస్ ట్రూప్ అంబుష్ చేయగా ఆ కాల్పుల్లో 10 మంది భారత జవానులను మృతి చెందడంతో దేశవ్యాప్తంగా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలియచేసారు. దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో 214 మంది పోలీసులు అమరవీరులైనారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరు(నరేంద్ర, గణేష్) పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి అమరవీరులైనారు. సోమవారం నుంచి వచ్చే 11 రోజుల పాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అలాగే పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసు డిపార్ట్మెంట్ వారికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. అమరవీరుల పవిత్ర ఆత్మ శాంతించాలని, దేశంలో విధి నిర్వహణలో మరణించిన టువంటి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు. అనంతరం పి. శ్రీదేవి , ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ తూర్పుగోదావరి జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించినారు. ఈ సందర్భంగా ఆమె భర్త శేష ప్రసాద్ కు అడిషనల్ కార్పస్ ఫండ్ క్రింద లక్ష రూపాయలు, ఆదరణ పథకం కింద లక్ష రూపాయలు, ఫ్లాగ్ ఫండ్ కింద 25 వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేసినారు. అనంతరం వి. శ్రీనివాసరావు(ఎ ఆర్ పి సి - 606) తూర్పుగోదావరి జిల్లా (ఏ ఆర్) విభాగం నందు పనిచేస్తూ అనారోగ్య కారణాల రీత్యా మరణించినారు. ఈ సందర్భంగా వారి యొక్క సతీమణి నాగమణి కి అడిషనల్ కార్పస్ ఫండ్ కింద రావలసిన లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్ని రాముడు , మున్సిపల్ కమీషనర్ కేతన్ గార్గ్, అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఇన్స్పెక్టర్( ఎస్ బి) అనసూరి శ్రీనివాసరావు , డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి, స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.

# జొన్నాడ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష

**జాతీయ రహదారిపై ప్రయాణికుల ఇక్కట్లు తీర్చాలని అధికారులకు ఆదేశాలు**

**గుత్తేదారులపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన హైవే సిబ్బంది పై ఎమ్మెల్యే ఆగ్రహం**

ప్రజా భూమి ఆలమూరు



కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం జొన్నాడ వద్ద నిర్మాణం చేపట్టిన ఫ్లై ఓవర్ పనులుపై జాతీయ రహదారి అధికారులతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు. ఫ్లై ఓవర్ వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని,ఈ నిర్మాణానికి ఇరు వైపులా రోడ్డు గోతులమయం అవ్వడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల ఇక్కట్లు తక్షణం తీర్చాలని ఆదేశించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం జాప్యానికి కారణాలు తెలుసుకున్న ఆయన గుత్తేదారు సంస్థ పట్ల అసహనం వ్యక్తంచేశారు. అవసరమైతే యాజమాన్యంతో నేరుగా మాట్లాడతానని ఇచ్చిన సమయానికి వచ్చే మార్చి నాటికి పనులు మాత్రం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హైవే అధికారులతో కలసి రావులపాలెం మీదుగా టోల్ గేట్ వరకు రహదారిని పరిశీలించారు. రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా చేపట్టిన సర్వీస్ రోడ్డుకు ఆటంకాలు లేకుండా చూస్తామని ఆ రోడ్డును పూర్తి చేయాలని సూచించారు. రావులపాలెం బస్ స్టేషన్ వద్ద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే అరటి మార్కెట్ చిన్నపాటి వర్షానికి మునుగుతుందని సమస్యను పరిష్కరించేందుకు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని హైవే అధికారులను ఆదేశించారు. కక్ష సాధించే విధంగా కొంత మంది వ్యాపారుల దుకాణాల వద్ద బోర్డులను తొలగించడం తగదని హెచ్చరించారు. తరచూ విభేదాలకు నెలవుగా మారిన



టోల్ గేట్ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రతీ టోల్ గేట్ వద్ద ప్రోటోకాల్ వాహనాలకు ప్రత్యేక మార్గం ఉన్నట్టే ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించారు.

హైవే సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

రావులపాలెం అరటి మార్కెట్ వద్ద చిరు వ్యాపారులను ఇబ్బందులు పెడుతున్నారని తమ గోడును విన్నవించుకుం టున్న బాధితులపై హైవే సిబ్బంది దురుసుగా మాట్లాడటంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా ప్రతినిధులు,,ఉద్యోగులు ప్రజా సేవకులని వారి సమస్యను పరిష్కరించాలే తప్ప వారిపై దురుసుగా ప్రవర్తించడం తగదని హైవే సిబ్బందిని ఎమ్మెల్యే సత్యానందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గుత్తుల పట్టాభి రామయ్య,అయినవిల్లి సత్తిబాబు గౌడ్,కాస సాగర్,మైగపుల గురవయ్య నాయుడు,గొడవర్తి బాబీ, తాడి శ్రీనివాస్ రెడ్డి,నల్లబాబు, చింతలపూడి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాపు ఐక్యత గ్రూపు ద్వారా లక్ష్యాన్ని మించి ఆర్ధిక సహాయం!

**సీనియర్ న్యాయవాది మాగాపు అమ్మి రాజు.**

**కాపు ఐక్యత గ్రూపు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం**

ప్రజాభూమి, రామచంద్రపురం.



కాపుఐక్యతా గ్రూపు పెట్టి లక్ష్యాన్ని మించి నియోజకవర్గంలో నిరుపేదల కాపు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేరడం సంతృప్తి గా ఉందని ప్రముఖ న్యాయవాది మాగాపు అమ్మిరాజు అన్నారు ఈమేరకు రామచంద్రపురం మండలం ద్రాక్షారామంలో తోటపేటలో ఇటీవల మరణించిన దామిశెట్టి వీరబాబు కుటుంబానికి నియోజకవర్గ కాపు ఐక్య వేదిక సభ్యులు సమకూర్చిన రూ. 1,10,000 ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రూప్స్ లో1200 మంది ఉన్నారని



కేవలం. 140మంది మాత్రమే స్పందించారని ఇంకా పలువురు స్పందిస్తే మరింత ఆర్థిక సహాయం అందించగలమన్నారు . ఐనప్పటికీ దాతల సహకారంతో ఇప్పటివరకూ నిరుపేద కాపు 15 కుటుంబాలకు పాతిక లక్షలు పైగా సహాయం అందించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆ కుటుంబానికి హోప్ ఫౌండేషన్ సంస్థ ద్వారా సుమారు. 5000 విలువైన కిరాణా సరుకులు సహాయం చేశారు. దీంతో సందర్భంగా ఐక్యతా గ్రూపు దాతలకు అమ్మి రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కంచెర్ల చక్రి, ఆళ్ల బుజ్జి, అల్లం రామకృ ష్ణ, అల్లం చంటి, మాధవరపు ప్రభాకర్, చెలూరి సత్యం తదితరులు పాల్గొని ఆర్థిక సహాయం అందజేశారు..

## ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు ఎప్పటి నుంచి అమలు అవుతాయి?
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి




ప్రజాభూమి పులివెందుల టౌన్

ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు అవుతాయ్..? అసలు అవుతాయా.. లేదా..? ఒకవేళ ఐతే ఎప్పుడు..? అని టీడీపీ కూటమికి ఓటేసిన ఓటర్లు, లబ్ధిదారులు వేయి కళ్ళతో ఎదురు చూసి చూసి ఇప్పుడు ప్రజలు గందరగోళంలో పడిపోయారు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పులివెందుల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఉన్న తెలుగు ప్రజలు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6 పథకాల గురించి చర్చించుకుంటున్నారని దీనికి అసెంబ్లీ, మీడియా ఇంటర్వ్యూలలో నేతలు, మంత్రులు ఆఖరికి ముఖ్యమంత్రి కూడా పథకాల గురుంచి మాట్లాడుతూ చేతులు ఎత్తేసినట్టే అన్నట్టుగా చెప్పడంతో ప్రజల్లో మరింత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి సంపద సృష్టిస్తా పేదలకు పంచుతా అని, విజీనరీ, అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్స్ అని చెప్పి చంద్రబాబు ఇప్పుడు ఏం చేస్తున్నారు అనేది ఇప్పటికీ ఎవరికీ అర్థం కానీ మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. హామీల సంగతేంటి..? అని సామాన్యులు ప్రశ్నిస్తున్న పరిస్థితి వచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత సిలిండర్లు మాత్రం త్వరలో అమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చెపుతున్నప్పటికీ మిగిలినా హామీలు ఎప్పుడు సెట్ రైట్ అవుతాయో పైనున్న పెరుమాళ్ళకే ఎరుక అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచిత బస్సు హామీ ఏమైంది పిసిసి సభ్యులు అన్వర్ సూటి ప్రశ్న?



ప్రజాభూమి పోరుమామిళ్ల:

టిడిపి,జనసేన,బిజెపి పార్టీలు రాష్ట్ర మహిళలను నమ్మించి మోసగించడం అన్యాయం అని, అధికారంలోకి వచ్చేదానికి అనేక హామీలను ఇచ్చి మహిళలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని విస్మరించడం చాలా బాధాకరమని పీసీసీ సభ్యులు అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, అన్వర్ పోరుమామిళ్ల నుంచి మైదుకూరు వెళ్లే ఆర్టీసీ బస్సులో, తోటి మహిళ ప్రయాణికులతో కలిసి అమగంపల్లె వరకు ప్రయాణం చేసి, ఉచిత బస్సు హామీని ఎప్పుడు నెరవేరుస్తారని! కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని, ఆ రాష్ట్రాల్లో అమలవుతున్న, ఉచిత బస్సు పథకం మీరు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఎన్నికల సందర్భంగా, కూటమి పార్టీలు ప్రధానంగా మహిళలకు 3 హామీలు ఇచ్చాయి. అందులో ముఖ్యంగా ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం లాంటి హామీలతో, మహిళలను నమ్మించి, కూటమి పార్టీలకు ఓట్లు వేసేటట్లు చేశారు. తీరా ! ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 4 నెలలు పూర్తయిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేనప్పుడు ఎందుకు వాగ్దానాలను ఇవ్వాలని ఆయన ప్రభుత్వంపై విమర్శలను గుప్పించారు. అధికారంలోకి వచ్చేందుకు అనేక వాగ్దానాలు చేసిన కూటమి పార్టీలు , అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం చాలా దుర్మార్గమని మీరు ఇచ్చిన ఉచిత బస్సు హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, వలి, ముజాహిద్, ఆసిఫ్ అలీ, సులేమాన్, మహబూబ్ మరియు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతి పత్రం అందించిన సర్పంచులు



లక్కిరెడ్డిపల్లి, ప్రజా భూమి

రాష్ట్రంలో గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి సచివాలయంలో 11 మంది ఉద్యోగులను నియమించినది . గ్రామ సచివాలయ వ్యవస్థ పైన సరియైన పర్యవేక్షణ నియంత్రణ లేక గ్రామాల్లో సచివాలయం ఉద్యోగుల పనితీరు పై పర్యవేక్షణ లేక అధ్వాన్నంగా తయారయింది. ఈ రోజు అన్నమయ్య జిల్లాలోని గ్రామ పంచాయతీ సర్పంచులు సచివాలయ వ్యవస్థల పై సర్పంచులకు పూర్తి అధికారం ఇవ్వాలని సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు ఈ సందర్భంగా వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్లు అందించారు. గత మూడు సంవత్సరాల నుంచి సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వము గ్రామాలకు రావాల్సిన ఆర్థిక నిధులు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పంచాయతీ రాష్ట్ర కమిటీ సర్పంచ్ల వ్యవస్థాపక అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ నాయకత్వంలో గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రం సమర్పించిననామని పోరాటాలు, ఉద్యమాలు, చేసిన ఫలితం లేదని ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ సర్పంచులకు ఇస్తామన్న హామీలు నెలకు పదివేల రూపాయలు పారితోసషీకము, మాజీ సర్పంచ్ లకు జీవితకాల పెన్షన్లు అందించాలని, జిల్లా కలెక్టర్లు ద్వారా గ్రామపంచాయతీ సచివాలయంలో అజమాయిషీ పని తీరు మెరుగుపడాలని, అవసరమున్న మేరకు సచివాలయ సిబ్బందిని ఉంచి సచివాలయ సిబ్బందిని గ్రామ పంచాయతీకి అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ తో కూడిన వినతీ పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోనంపేట సర్పంచ్ మోతుకూరు లక్ష్మీనారాయణ, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి పూలు కుంట సర్పంచ్ పూలుకుంట పార్థసారథి రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెమ్మాడపల్లి సర్పంచ్ పల్లపు వాసు, ఉమ్మడి కడప జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు మట్టి సర్పంచ్ సోమారపు నాగార్జునచారి, మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , కాకులారం సర్పంచ్ మల్ రె డ్డి ,దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య, లక్కిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చ%శీ%ద్రయుడు, కుర్నూతల సర్పంచ్ వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, బి ఎర్రగుడి సర్పంచ్ రెడ్డయ్య, పాలెం గొల్లపల్లి మాజీ సర్పంచ్ రామచంద్ర, తదితర సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యార్థి దస్తగిరమ్మ మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య




ప్రజాభూమి పోరుమామిళ్ల:

బద్వేల్ పట్టణంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మైనర్ విద్యార్థి దస్తగిరమ్మను అమానుషంగా పెట్రోల్ పోసి కాల్చి చంపిన నిందితుడు విగ్నేష్ ని వెంటనే కఠినంగా శిక్షించాలని జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య సోమవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. విద్యార్థులపై పైశాచికంగా వ్యవహరించే దుర్మార్గులకు బహిరంగంగా ఉరిశిక్ష విధించాలని ఇటువంటి వారికి కఠినంగా శిక్ష పడితే మళ్లీ పునరావతం కాకుండా ఉంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఆడబిడ్డపై అత్యాచారం జరగకుండా ఉండాలన్న ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి శిక్షపడేలా చూడాలని పేర్కొన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకే రాష్ట్రస్థాయి పోటీలు

- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి
- రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభంలో వసుంధర దేవి





ప్రజాభూమి, హిందూపురంటౌన్

యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకే రాష్ట్రస్థాయి పోటీలను హిందూపురంలో ప్రారంభించినట్లు స్థానిక శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను శాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి వసుంధర దేవి ప్రారంభించారు. అంతకు ముందు క్రీడా పోటీలను ప్రారంభించడానికి వచ్చిన వసుంధర దేవికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పగుచ్చం అందించి ఆహ్వానం పలికారు. శాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులతో గౌరవ వందనాన్ని స్వీకరించారు. బంతిని స్వయంగా ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, యువత నేడు చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను క్రీడల వైపు మళ్ళించడం కోసమే రాష్ట్రస్థాయి పోటీలను ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థులు సైతం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యత నేర్చుకుంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలకు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందుకోసమే ఎంజీఎం క్రీడామైదానంలో రూ. 2 కోట్లతో నూతన ఇండోర్ స్టేడియం పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పనులు పూర్తి కాలేదన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులను వెంటనే పూర్తి చేయించి, ఇండోర్ స్టేడియం ను పుర ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ తో పాటు టిడిపి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలీబాల్

## రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి -పాడి పరిశ్రమను ఆదుకోవాలి

- రైతుల రుణాలను మాఫీ చేయాలి
- నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి
- రైతు మహాసభలో నేతల డిమాండ్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆరుగాలం కష్టపడి రైతులు సాగుచేసిన పంట ఉత్పత్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు 100% సబ్సిడీతో విత్తనాలు ఎరువులు అందజేయాలని కోరారు. సోమవారం ఏ ఐ కే ఎం ఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిగి రోడ్డులోని మోతుకపల్లి వద్ద సత్యసాయి జిల్లా రైతుల ప్రథమ మహాసభలు నిర్వహించారు. నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు సత్యసాయి జిల్లా నాయకులు రంగనాయకులు అధ్యక్షత వహించగా విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు మాట్లాడుతూ, సమాజంలో ప్రతిదీ వ్యవసాయంతో ముడిపడి ఉందని, రైతులు కష్టపడితే తప్ప సమాజం ముందుకెళ్లదని, అలాంటి రైతుల పట్ల నేటి ప్రభుత్వాలు ఏమీ పట్టింపు లేకుండా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను అలాగే గాలికి వదిలేస్తున్నారని తెలిపారు. రైతులు కుల,మత ప్రాంతాలకు అతీతంగా ఐక్యమై ప్రశ్నించినప్పుడు మాత్రమే రైతు సమస్యలు పోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలుగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి నాగ ముత్యాలు మాట్లాడుతూ, జిల్లాలో దాదాపు 65% మంది రైతులు వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నారని, ముఖ్యంగా పాల ఉత్పత్తి పై ఆధారపడి రైతులు ఎక్కువగా ఉన్నారని, రైతులు వేసే పాలకు తక్కువ ధర ఉండడంతో రైతుల త్రీవంగా నష్టపోతున్నారని, అందులో భాగంగానే హిందూపురంలోనే ప్రభుత్వ డైరీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య ఉపన్యాసకులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎం.గిరీష్ మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా పోయాయని, ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పిస్తాయని చెబుతూనే కాలం గడుపుతున్నారని, జిల్లాలో ఉన్న మొక్కజొన్న, మిరప వంటి పంటలకు గిట్టుబాటు ధరలు మరింత పడిపోవడంతో రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. వెంటనే గిట్టుబాటు ధరలు కల్పించాలని, అలాగే రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద నీటి ప్రాజెక్టు అయిన హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయాలని ఉద్యమం నిర్మించామని, దాని ఫలితంగా అప్పటి ప్రభుత్వం కాలువలను తవ్వి కొన్ని చెరువులకు కూడా నీళ్లు రావడం జరిగిందన్నారు. అయితే హంద్రీనీవా ప్రాజెక్టుకు నికరజలాలు కేటాయించలేదని, దీనివల్ల ప్రతి సంవత్సరం చెరువులకు నీరు రావడం లేదని, హంద్రీనీవా ప్రాజెక్టుకు వెంటనే నికరజలాలను కేటాయించాలని, ప్రతి సంవత్సరం జిల్లాలోని చెరువులకు నీళ్లు ఇవ్వాలని, మరోవైపు ప్రభుత్వం ఇళ్లకు, వ్యవసాయ బోర్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు పద్ధతిని వేగవంతం చేస్తోందని, దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమ స్ఫూర్తితో రైతుల పోరాడాలని అందులో భాగంగానే సత్యసాయి జిల్లా రైతుల ప్రథమ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సందర్భంగా సత్యసాయి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సంజురాయప్ప, ఉపాధ్యక్షులుగా నాగిరెడ్డి, కార్యదర్శి గా రంగనాయకులు, కోశాధికారిగా శంకరప్ప, కార్యవర్గ సభ్యులుగా నరసింహప్ప, జయరామప్ప, శంకరప్ప, నంజేగౌడ, చలపతి, కిష్టప్ప, శంకర్ రెడ్డి, నాగరాజు, గోపాల్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం, పరిగి,సోమందేపల్లి,అమరాపురం, మడకశిర మండల రైతులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పేరుతో అడ్డంగా దోపిడి
### -నెల రోజుల్లో ఎంజీఎం క్రీడా మైదానాన్ని తీర్చి దిద్దుతాం -క్రీడా మైదానాల అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు సహకరించాలి -శాప్ చైర్మన్ రవి నాయుడు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గత వైకాపా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రభుత్వ ధనాన్ని అడ్డంగా దోపిడీ చేసిందని శాప్ చైర్మన్ రవి నాయుడు ఆరోపించారు. హిందూపురం పర్యటనలో భాగంగా పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రవి నాయుడు విలేకరులతో మాట్లాడుతూ, 2014-19 మధ్యకాలంలో టిడిపి అధికారంలో ఉందని, ఆ సమయంలో క్రీడలను ప్రోత్సహించాలని సంకల్పించి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో క్రీడా వికాస్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే 2019 ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కేవీకే కేంద్రాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గంలోనూ కేవికే కేంద్రాలు ప్రారంభం కాలేదన్నారు. విజయనగరంలో 99 శాతం పనులు పూర్తి అయ్యి, కేవలం ఒక్క శాతం రూ. 10 లక్షలు వెచ్చించి నీళ్ల సౌకర్యం కల్పించి ఉంటే ఇది వినియోగంలోకి వచ్చేదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పనులన్నీ పూర్తి అయినాయని, కేవలం విద్యుత్ సౌకర్యం మాత్రమే మిగిలి ఉందన్నారు. నెల్లూరులో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు క్రీడలను ప్రోత్సహించాలని రూ. 8.50 కోట్ల నిధులతో 150 ఎకరాల్లో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దీనిని సైతం గత ప్రభుత్వం ప్రారంభించలేదంటే క్రీడలపై గత ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతోందన్నారు. క్రీడల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రభుత్వ నిధులను దోచుకుని దోచుకున్నారని ఆరోపించారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలను ప్రోత్సహించాలని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒలంపిక్స్ క్రీడలకు ఎక్కువ మందిని పంపాలని చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. దీనికోసం క్రీడా వికాస్ కేంద్రాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. అవసరమైతే క్రీడా మైదానాలను పిపిపి మోడల్ తరహాలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది అన్నారు. ఎంజీఎం క్రీడా మైదానాన్ని నెల రోజుల్లో అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. క్రీడా మైదానంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం పనులను రీటెండర్ నిర్వహించి పనులు ప్రారంభిస్తామన్నారు. ఎంజిఎం క్రీడా మైదానం విషయంలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో చర్చించి మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. పారిశ్రామికవేత్తలు సి ఎస్ ఆర్ నిధుల నుంచి క్రీడా మైదానాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. చాలామంది పారిశ్రామికవేత్తలు సి ఎస్ ఆర్ నిధులను వారి సొంత రాష్ట్రాలలో వినియోగిస్తున్నారని, భూములు ఇచ్చి, రాయితీలు కల్పించిన రాష్ట్రంలో కొంతమేర నిధులను కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డి ఎస్ డి ఓ తో పాటు స్థానిక పీడీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్
### మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



ప్రజాభూమి,మడకశిర

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. సోమవారం మడకశిర పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిల ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికేనని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుకోవడం జరిగిందన్నారు. పింఛను మంజూరు చేయాలని, ఇళ్లు బిల్లులు అందించాలని, తాగునీరు, సాగు నీరు, తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా అందినట్లు తెలిపారు. ప్రజలు అందించిన సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## ఆగళిలో టిడిపిలోకి చేరికలు



ప్రజాభూమి,మడకశిర

ఆగళి మండలం పూలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు యోగేష్ యాదవ్ ,ఈరన్న, రేవన్న తిమ్మారెడ్డి రాజు, తదితర కుటుంబాలు, సోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఇరువురు నాయకులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు పేర్కొన్నారు.


## విరాళం అందించిన ఈరలకప్ప




ప్రజాభూమి మడకశిర

మడకశిర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఈరలకప్ప తనవంతుగా నాగుల కట్ట నిర్మాణానికి విరాళం అందించారు గుడిబండ మండలంలోని శంకరగల్లు గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న నాగుల కట్ట నిర్మాణానికి గ్రామస్తులు విరాళాలు కోరగా తనవంతుగా ఈరలకప్ప స్వగ్రామం పల్లరం నందు రూ.2 వెలు గ్రామస్తులకు నగదు రూపంలో విరాళం అందించారు.

## మూడు పువ్వులు ఆరు కాయలుగా ఈ స్టాంపుల దందా




ప్రజాభూమి,మడకశిర

మడకశిర పట్టణంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా ఈ స్టాంపుల దందా జోరందుకుంది. ఈ స్టాంపుల ఆసరాగా చేసుకుని ఇష్టాను సారంగా వారు చెప్పిందే ధర అన్నట్టు పట్టణంలో జోరు అందుకుంది. ఈ స్టాంప్ పేపర్ ఒకటి స్టాంప్ విలువ 20 రూపా యలు ఉంటే 130,50 రూపాయలు ఉంటే 250 అధికంగా వసూ లు చేసున్నారు ఆంధ్ర బ్యాంక్ సమీపంలో ఉన్న నెట్ సెంటర్లో ప్రజ లను అడ్డగోలుగా దోచుకుంటున్న వారిపై అధికారులు తక్షణమే చర్య లు తీసుకొని వారి లైసెన్సులు రద్దు చేస్తే ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజాభూమి



# ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి రీ ఓపెన్ కు కాకుండా సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్

ప్రజాభూమి,తిరుపతి,



ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీని పరిశీలించి రీఓపెన్ కాకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అందిన ఫిర్యాదుల పరిష్కారం మరియు రీ ఓపెన్ చేసిన ఫిర్యాదులపై జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో జెసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా, క్వాలిటీతో సకాలంలో పరిష్కరించాలని, సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి అందిన సమస్యలు రిఓపెన్ అయితే సంబందిత శాఖల అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెవెన్యూ డివిజన్ కు సంబంధించి ఆర్ డి ఓ లు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.

పిర్యాదు దారులు సంతృప్తి చెందేలా ఎండార్స్మెంట్ చేయాలని, మరల రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించాలన్నారు, పరిష్కరించలేని ఫిర్యాదులకు సంబంధించి ఏ కారణం చేత పరిష్కారం కాలేదనే విషయాన్ని అర్జీదారునికి స్పష్టంగా తెలియచేయాలన్నారు, అవసరమైతే అర్జీదారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా ఒకటికి, రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని, కిందిస్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధానం ఇస్తే మళ్లీ రీ ఓపెన్ అవుతాయని దానికి సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పి జి ఆర్ ఎస్ పై కిందిస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించేలా తగు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గ్రామ వార్డు సచివాలయ అధికారిణి సుశీల దేవి, హౌసింగ్ పి.డి, సి.పి. ఓ వెంకటేశ్వర్లు,సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి చిన్నయ్య, తదితర జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 193 అర్జీలు

ప్రజాభూమి,తిరుపతి,



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్దేశించిన సమయం లోపు పరిష్కారం చూపాలని, అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ డా . ఎస్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు.

సోమవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, నరసింహులు తో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు

రెవెన్యూ శాఖ %–% 131 , పంచాయతీరాజ్ శాఖ –6, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ –1, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్– 3, పోలీస్ – 17, సెర్ప్ – 7, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్–9, స్కూల్ ఎడ్యుకేషన్ –4, ఎం.ఏ.యు.డి – 5, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు – 1, హౌసింగ్ –1, అటవీ శాఖ – 1, ఏ.పి.ఎస్.ఆర్. టి.సి – 1, మెడికల్ – 1, ఏ.పి.ఐ.ఐ.సి – 01, ఇరిగేషన్ –1, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ – 01, టి టి డి 02 వెరసి మొత్తం 193 వినతులు రావడం జరిగిందని అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

# రోడ్డును బాగు చేసి శ్రీవారి కృపకు పాత్రులు కండి





ప్రజా భూమి, రామచంద్రపురం

కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని ప్రసన్నం చేసుకోవాలంటే ఒళ్ళు హూనం కావాల్సిందే. రెండు నియోజకవర్గాల మధ్య ఉన్న రోడ్డు భక్తుల పాలిట శాపంగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట్లలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి ప్రతిరోజు కొన్ని వందలమంది వస్తుంటారు. శనివారం అయితే కొన్ని వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించేసుకుంటూ ఉంటారు. అయితే స్వామి వారి దర్శనానికి వెళ్లే దారి తిరుపతి నుండి కమ్మపల్లి మీదుగా అప్పలాయగుంటకు దగ్గర దారి కావడంతో అనేకమంది భక్తులు ఈ దారి గుండా వెళ్లి స్వామివారిని దర్శి చేసుకుంటూ ఉంటారు. అయితే ఈ దారి ఇప్పుడు అడుగడుగునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, రోడ్డు కోతలు అయ్యి కంకర తేలాడుతుంది. ఇప్పుడు ఈ రోడ్డు గుండా వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకోవాలంటే నరకప్రాయంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గత 15 సంవత్సరా మునుపు ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేశారని అయితే అప్పటినుండి ఇప్పటివరకు రోడ్డు ఎలా ఉన్నదని చూసిన పాపాన పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు చంద్రగిరి నియోజకవర్గ, నగిరి నియోజకవర్గం మధ్యలో ఉండటం గ్రహణంగా మారడంతో ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకో లేకుండా పోయింది. ఇప్పటికైనా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తన నాని, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ నాయుడు స్పందించి రోడ్డును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు

# గ్లోబల్ ఎడుకేషన్ ఎక్సెలెన్స్ -2024 అవార్డు గ్రహీత గౌతమీస్ ఆక్సఫర్డ్ మోడల్ స్కూల్..

ప్రజాభూమి,రేణిగుంట



గ్లోబల్ ట్రయంప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ ఎడుకేషన్ సమ్మిట్ – 2024 ఉత్తమ అవార్డు గ్రహీత ఎన్నికైన విద్యాసంస్థ తిరుపతి జిల్లా లోని రేణిగుంట లో గల ఏకైక విద్యాసంస్థ గౌతమీస్ ఆక్సఫర్డ్ మోడల్ స్కూల్. ఇంతటి ఉత్తమ ప్రతిభను కనబరిచి అవార్డు నీ కైవసం చేసుకున్న స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి మురళీకృష్ణ అందుకోవడం ఎంతో హర్షనీయమని తోటి ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు అన్నారు. అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప ఎడుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడానికి సహకరించిన స్కూల్ ఉపాధ్యాయులు మరియు తల్లి దండ్రులు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని ఆమె అన్నారు.

# నాచూపు,నాఅడుగులు, నాఆలోచనలునియోజకవర్గ అభివృద్ధి వైపు...

-తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలం...

-చంద్రగిరికి, పార్టీకి చెడ్డ పేరు రానివ్వను...

-తప్పు చేసి ఉంటే టవర్ క్లాక్ వద్ద నిలదీయండి...

-సభ్యత్వ నమోదు శిక్షణ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ...

ప్రజా భూమి,చంద్రగిరి :



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కోసం చంద్రగిరి పట్టణంలోని ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం 6 మండలాల నియోజకవర్గస్థాయి నాయకులు, మండల నాయకులు, జనరల్ సెక్రటరీలు, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే నానికి ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని పేరు పేరున పలకరిస్తూ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పోలీసుల అమరవీరుల దినోత్సవంను పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిన పోలీసులకు మూడు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఎంయల్ఏ నాని మాట్లాడుతూ గెలిచిన తర్వాత నియోజకవర్గ నాయకులతో 2వ సారి మీటింగ్ పెట్టడం జరిగిందని అన్నారు. పార్టీ సభ్యత్వం నమోదు రుసుము 100 రూపాయలు మాత్రమే నని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారి సంక్షేమం కోసం పార్టీ ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు. ఏదైనా ప్రమాదవశాత్తు కార్యకర్త మృతి చెంది నప్పుడు మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు ఇస్తుందని, పార్టీ సభ్యత్వం ఉన్న వ్యక్తికి గతంలో 2లక్షలు రూపాయలకు మారుగా 5 లక్షలు రూపాయలకు ఆర్థిక చేయూతను పెంచి ఇవ్వటానికి నిర్ణయించిందన్నరు. టిడిపి జాతీయ అధ్యక్షులుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2015 నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

చంద్రగిరి గెలుపు కార్యకర్తల కృషి ఫలితమే:

చంద్రగిరిలో తాను ఎమ్మెల్యేగా గెలవడం వెనుక కార్యకర్తల కృషి ఫలితం ఉన్నదని పులివర్తి నాని అన్నారు. తన గెలుపుకు కృషి చేసిన చంద్రగిరి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నాని కుటుంబం ఎక్కడా అవినీతి చెయ్యదని, చేసివుంటే చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద షర్ట్ పట్టుకొని నిలదీయండి అని గతంలో యువగళం సభలో చెప్పానని, ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి అతని అనుచరులు పేటీఎం బ్యాచ్ తన కుటుంబంపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపించగలరా అని సవాల్ విసిరారు. తన పైన పసలేని ఆరోపణలు చేయటం, బురద చల్లడం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి పనేనని, ఇకనైనా అలాంటివి మానుకోవాలన్నారు. తాను గాని, తన కుటుంబ సభ్యులు కాని ఏ ఒక్క అధికారి వద్ద కూడా లంచం తీసుకోలేదని తెలుపుతున్నానని చెప్పారు. లంచం తీసుకునే కన్న ఆరోజే చనిపోతాను గాని ఆపని చేయను అని కార్యకర్తల ముందు ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. ఎలాంటి పరిస్థితులలోనూ చంద్రగిరి నియోజకవర్గానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిన్న బాబు లోకేష్ లకు తల వంపులు తెచ్చే చెడ్డ పనికి తాను పూనుకోనని ప్రకటించారు. సోషల్ మీడియాలో వచ్చే నిరాధారమైన తప్పుడు ప్రచారాలను నమ్మ వద్దని నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ పథకంలో పార్టీలకు అతీతంగా పనుల చేస్తున్నామని, చంద్రగిరి మండలంలో వచ్చిన మినీ గోకులాలను లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులను కోరానని వివరించారు. చిన్న చిన్న కాంట్రాక్టులు కింద స్థాయి కార్యకర్తలకు ఇచ్చే భాధ్యత తనదని చెప్పారు. పార్టీ సభ్యత్వ నమోదును 100% చేసేలా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చంద్రగిరి మొదటి స్థానంలో నిలబడేలా చూడాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు, మహిళలు, యువత, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలఆకలితెలిసినప్రభుత్వం... పేదలకు అండగా నిలుస్తుంది ఈ ప్రభుత్వం...!

-ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులు ఆకలితో ఉండకూడదు...

-రోగుల కోసం భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని...

-కూటమి పాలనలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... ఎమ్మెల్యే

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి లోని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతున్న రోగులు ఆకలితో ఉండకూడదని, భోజనం కొరకు ఇబ్బందులు పడకూడదని కూటమి పాలనలోని సంక్షేమ ప్రభుత్వం భోజన పథకాన్ని ఏర్పాటు చేసిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ముందుగా చంద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి మండల నాయకులతో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి సూపరిండెంట్ డాక్టర్ అరుణ వైద్య సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రిబ్బన్ కత్తిరించి ఉచిత భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాపులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిన్నబాబు లోకేష్ లు చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చి మెరుగైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి... మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు పోస్టుమార్టం తిరుపతిలో ఆలస్యం అవుతున్నదని, వారి ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో చంద్రగిరిలో నూతనంగా పోస్టుమార్టం గదిని ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా సోమవారం నుంచి చంద్రగిరి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఉచితంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వైద్యం పొందుతున్న రోగులకు స్వయంగా భోజనం పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెచ్చుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసుపత్రులలో భోజన పథకానికి రూపకల్పన చేసినట్లు తెలియజేశారు. రోగుల కోసం రుచికరమైన వంటలతో భోజనాలను అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రోగులు సమయానికి భోజనం చేసి తగిన వైద్యాన్ని పొంది ఆరోగ్య వంతులుగా ఇండ్లకు చేరుకోవాలన్న ప్రభుత్వ ఆకాంక్షను ఆయన వివరించారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. రోగులకు ఉచితంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం పథకం కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# ప్రతి సోమవారం కలెక్టరేట్ నందు సంపద కేంద్రాల నుండి తయారు చేసిన వర్మి కంపోస్ట్ అమ్మకాలు


ప్రజాభూమి,తిరుపతి,




సంపద కేంద్రాల నుండి తయారు చేసిన వర్మి కంపోస్ట్ అమ్మకాలు ఎంతో ఉపయోగ కరం అని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఆవరణ నందు కరకంబాడి సంపద కేంద్రం నుండి సేకరించిన వర్మీ కంపోస్టు అమ్మకాలను జిల్లా కలెక్టర్ గారు గ్రామ పంచాయితీ అధికారిణి సుశీల దేవి తో కలిసి ప్రారంభించి వర్మీ కంపోస్టును కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీల నందు సేకరించిన వర్మి కంపోస్టును ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రోజున ప్రదర్శించి వచ్చిన ప్రజలకు వర్మి కంపోస్టు పై అవగాహన కల్పించడం గొప్ప మంచి పరిణామం అని, వర్మి కంపోస్టును ఎటువంటి కెమికల్స్ లను వాడకుండా ప్రకృతి సిద్ధంగా తయారు చేయబడిన వాటిని ఇంటిలో పెంచుకునే పూల మొక్కలు, పండ్ల, కూరగాయల మొక్కలకు ప్రకృతి సహజంగా తయారుచేసిన ఎరువుగా వాడుకోవడం వల్ల వాటి ఎదుగుదల బాగుంటుందనీ, అలాగే వీటి ద్వారా వచ్చిన ఉత్పత్తులను వాడుకోవడం ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం అందుతుందనీ తెలిపారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ వర్మి కంపోస్టును మార్కెట్ ధరతో పోలిస్తే మంచి ధరకు అందించడం జరుగుతోందనీ, ప్రతి పంచాయితీ నుండి సేకరించిన ఈ వర్మి కంపోస్టును ప్రతి వారం జిల్లా కలెక్టరేట్ నందు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రోజున అమ్మకము జరుపనున్నామనీ, ఈ అమ్మకం ద్వారా వచ్చిన నగదును తిరిగి సంబంధిత గ్రామ పంచాయితీలో ఇతర ప్రజోపయోగ పనులకు వినియోగించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్. శివ శంకర్ రెడ్డి, కరకం బాడీ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# పరిశీలన పేరుతో బెదరించడం తగదు

ప్రజాభూమి, హిందూపురంటౌన్




ప్రతి పక్షంలో ఉన్న సమయంలో అండగా ఉంటామని చెప్పి... అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలను వేధించడం ఎంత వరకు న్యాయమని అంగన్వాడీలు పేర్కొన్నారు. అధికార టిడిపి మహిళా విభాగం, టిడిపి నాయకులు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీల పేరుతో అంగన్వాడీ కార్యకర్తలను వేధించడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు, అంగన్వాడీలు సిడిపిఓ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేసి, సిడిపిఓ రెడ్డి రమణమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ, టిడిపి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడవక ముందే అంగన్వాడీ కేంద్రాల తనిఖీ పేరుతో వేధించడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 42 రోజుల పాటు ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు, మహిళా విభాగం నాయకులు సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు ఇచ్చి అంగన్వాడీల సేవలను ప్రశంసించి, చేస్తున్న సేవలకు రూ. 50 వేల వేతనాలు ఇచ్చినా తక్కువే అని చెప్పి ప్రస్తుతం మంత్రి లోకేష్ చెప్పారని అని చెబుతూ సెంటర్ లకు వెళ్లి అందరిని బెదరిస్తున్నారన్నారు. తనిఖీల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే విధంగా అధికారాన్ని అడ్డు పెట్టుకుని వేధింపులకు పాల్పడితే పెద్ద ఎత్తున ఆందోలన కార్యక్రమాలకు సిద్ధమవుతామని, అప్పటికి న్యాయం జరగకపోతే చలో నారా లోకేష్ పేరుతో కార్యక్రమాన్ని చేప దుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు వీఆర్ రాము, ప్రాజెక్ట్ అధ్యక్షులు శోభమ్మ, కార్యదర్శి లావణ్య, సెక్టర్ లీడర్స్ శైలమ్మ, విజయలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.

# వంతెన పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూర్ ప్రధాన రహదారి వద్ద ఉన్న వంతెన పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సోమవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజారెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తహసిల్దార్ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంతేబిదనూర్ వెళ్లే ప్రధాన రహదారిలో పెన్నా నది మీద ఒక బ్రిడ్జి ఉందని, ఆ బ్రిడ్జి దగ్గర కొంతమంది అవగాహన లోపంతో ఇసుక తరలిస్తున్నారని వాపోయారు. అలా ఇసుకను తరలించడం వలన బ్రిడ్జి కూలిపోయే అవకాశం ఉందని, అధికారులు తగిన చర్యలు తీసుకొని వంతెన పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ఆవులప్ప, రాఘవేంద్ర, నటరాజ్, వినయ్, అంజప్ప,రామచంద్ర పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయవాడలో డాక్టర్ పసుపులేటి శంకర్ ఆంధ్ర రత్న గౌరవ పురస్కారం



ప్రజా భూమి ఒంటిమిట్ట: తెలుగు భాషాభివృద్ధికి, విద్యా ర్థులలో వ్యక్తిత్వం ,వికాసము, జాతీయ నవైకృత,నాయకత్వ లక్షణాలు ఇతర సామాజిక అవసర ఉపన్యాసలతో ప్రేరణ కలిగించిన ఒంటి మిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు,హిందూ ధర్మం టెంపుల్ ప్రేయర్ సొసైటీ జాతీయ చైర్మన్ డాక్టర్ పసుపులేటి శంకర్ ఆంధ్రరత్న గౌరవ పురస్కారం విజయవాడలో సోమవారం ఉదయం అందుకొని ఘనమైన సన్మానము పొందారు. అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అవేర్నెస్ సొసైటీ అర్పిత సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యములో విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కార్యాలయ భవనమందు 24 వ ఆత్మీయ పురస్కారాల ప్రధానోత్సవనికి రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ గెస్ట్ అఫ్ హానర్ గా పాల్గొని అద్భుతమైన ప్రసంగం చేశారు. మన దేశ సంస్కృతి సంప్రదాయల లో తెలుగునేల కు గొప్ప గుర్తింపు గౌరవాలున్నాయన్నారు. కన్నడ సినీనటి పంకజ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలవల్ల మన కళలను మరింత పెంపొందించుకోగలమన్నారు. విజయవాడ గుణదల కార్పొరేటర్ సునీత రాజమండ్రి కి చెందిన సత్యనారాయణ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ విజయకుమార్ తదితరులు ప్రసంగించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో ప్రతిభా పాటవాలు కలిగిన 26 మంది కళాకారులను జ్ఞాపికలు పతకాలు శాలువాలతో సన్మానించారు.అంతకు ముందు రాష్ట్రము లోని పలుప్రాంతాల నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# భవన నిర్మాణం కొరకు 20 వేలు విరాళం

## స్వచ్ఛంద సేవలకు భవన నిర్మాణం - స్వచ్ఛంద విరాళాలు సామాజిక బాధ్యత


## జె ఎన్ టి యు ప్రొఫెసర్ డాక్టర్ శేష మహేశ్వరమ్మ



ప్రజాభూమి, పులివెందుల పులివెందులలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి నూతన భవన నిర్మాణం కొరకు జె ఎన్ టి యూ ప్రొఫెసర్ డాక్టర్ శేష మహేశ్వరమ్మ 20 వేల రూపాయలు సోమవారం ఆమె ఛాంబర్ నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, కార్యదర్శి సునీత లకు విరాళం మొత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ హితం కొరకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అందిస్తున్న సేవలకు భవన నిర్మాణం అవసరం ఎంతో ఉందని, అందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విరాళాలు అందించి సమాజ సేవల కు తోడ్పాటు నా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేశానని, భవిష్యత్ లో మరింత సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సేవా సమితి కి అందజేసే విరాళాల కు పన్ను రాయితీ వర్తిస్తుంది అని కావున పుట్టినరోజులు, వేడుకలు, జ్ఞాపకార్థాల సందర్భంగా అయినా నూతన భవన నిర్మాణం విరాళాలు అందజేయదలచిన వారు 996650 9364 కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు నారాయణ స్వామి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైంది

- విగ్నేష్ ను కఠినంగా శిక్షించాలి
- పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని, ఇంటర్ విద్యార్థిని దస్తగిరమ్మను ప్రేమ పేరుతో వేధించి శనివారం పెట్రోల్ పోసి కాల్చిన విగ్నేష్‌ను నడి రోడ్డులో ప్రజలు చూస్తుండగా ఎన్ కౌంటర్ చేయాల ని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భం గా సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బద్వేల్ కి చెందిన విగ్నేష్ ఈ దారుణానికి ఒడి కట్టడం చాలా దుర్మార్గమన్నారు. దస్తగిరమ్మను చిత్రహింసలు చేసి పెట్రోల్ పోసి కాల్చిన నీచున్ని బహిరంగంగా ఉరితీయాలని, లేదా ఎన్కౌంటర్ చేయాలన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరువైందన్నారు. వరుస మాన భంగాలు, హత్యలతో ఆంధ్రప్రదేశ్ ను అత్యాచార ప్రదేశ్ గా మార్చింది కూటమి ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోంమంత్రి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండల అధ్యక్షుడు మాబు, సింహాద్రిపు రం మండల నాయకులు శివ, పులివెందుల టౌన్ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కార్మిక సంఘాలకు పిలుపు




ప్రజాభూమి పోరుమామిళ్ల: ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య నగరమైన ముంబైలో స్వాతంత్ర. సమరయోధులు ఎం ఎం . లాల లజపతిరాయ్ స్థాపించినటువంటి మొట్టమొదటి జాతీయ కార్మిక సంఘం ఏఐటీయూసీ.అని బ్రిటిష్ కాలంలోనే పరిశ్రమల్లో కార్మికులకు యూనియన్లు ఏర్పాటు చేసి కార్మిక హక్కుల కొరకు అనేక సమ్మెలను ఆందోళన చేసి 44 చట్టాలను సాధించిన చరిత్ర కలిగినటు వంటి కార్మిక సంఘం, భారత దేశ స్వాతంత్రం కోసం, సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా, దేశంలో శ్రమ దోపిడీ లేని సమ సమాజం సోషలిజం కోసం మమేక మై పోరాటాలు త్యాగాలు చేసిన చరిత్ర కలిగిన సంఘం ఏఐటియుసి 105 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నియోజ కవర్గంలోని అన్ని మండల నియోజకవర్గ కేంద్రాల్లో జెండాలు ఎగురవేసి సభలు, సమావేశాలు నిర్వహించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశ సంపద అయినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు, ఆటో హమాలి భవని నిర్మాణం, పంచాయతీ ,తోపుడు బండ్లు,, ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం చేతివృత్తి సంఘాలు , నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు కార్యదర్శులు వీరయ్య, సఫా, చేతి వృత్తి సంఘం నాయకులు కేశవ, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేనివి

- శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసులందరికీ జోహార్లు
- సిద్ధవటం 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప





ప్రజా భూమి ఒంటిమిట్ట: పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేనిదని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప తెలిపారు. బెటాలియన్ లో సోమవారం జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ముఖ్య అతిథిగా విచ్చేసి బెటాలియన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అమరులైన పోలీసు వీరులకు ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారన్నారు. అమరవీరుల ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి, మరియు యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు. దేశ సరి హద్దులలో పర్వతశ్రేణులు, మంచు కొండలు వంటి క్లిష్ట పరిస్థితులు ఉంటాయని, అయినప్పటికీ మన జవానులు దేశ రక్షణలో నిరంతరం మునిగి ఉంటార న్నారు. రాష్ట్రంలోని పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో, చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దేశభద్రత కోసం రేయనక, పగలనక విధినిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావ లోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పర మార్థాన్ని గుర్తిస్తూ కొనియాడటం మనందరి కర్తవ్యమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసుల వీర మరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉందన్నారు. అయినప్పటికీ ధైర్యంతో పోలీసులు ముందుకు దూసుకు పోతూనే ఉన్నామని, ఉగ్రవాదం, తీవ్రవాదం, కరుడుగట్టిన మతోన్మాదం మితిమీరిపోతున్న ప్రస్తుత తరుణంలో పోలీసు వృత్తి ప్రాణాలతో చెలగాటం అని తెలిసి కూడా వాటిని లెక్కచేయక ప్రజాసేవలో నిమగ్నమవుతు న్నామన్నారు. అనేక క్లిష్ట పరిస్థితులలో అనగా అగ్నిప్రమాదాలు, తుఫాన్ (సైక్లోన్)లు సంభవించు సందర్భాలలో పోలీసుల పాత్ర చాలా ఉందని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడే క్రమంలో పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్ ఉన్నారన్నారు. పోలీసులు ఇతర రక్షణ విభాగాలలో భారతదేశం అంతటా ప్రాణాలకు తెగించి దేశ రక్షణలో భాగంగా ఉన్నారన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కు చెందిన శామ్యూల్, రమేష్ లు ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారని వారితో పాటుగా ఈ ఏడాది దేశవ్యాప్తంగా అమరులైన 216 మంది పోలీసు అమరవీరులు అందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు థియోఫిలాస్, ఆర్.ఐ లు అలీబాష, కే.వి రమణ, సి.ఆర్.కే రాజు, టి. శ్రీనివాసరావు, గోవిందరాజు, రేంజర్ కళావతి, బెటాలియన్ యూనిట్ ఆసుపత్రి వైద్యధికారి దివ్యారాణి, ఆర్.ఎస్.ఐ లు బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు

## జగన్మోహన్ రాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు






ప్రజా భూమి ఒంటిమిట్ట: రాజంపేట నియోజక వర్గం అభివృద్ధి పదంలో పయనించేలా పరుగులు పెట్టిస్తున్న అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు పుట్టినరోజు వేడుకలు ఒంటిమిట్ట రామాలయం సమీపంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్లుగీత మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పని జరిగిన అధికారులు చమ్మర్తి జగన్ మోహన్ రావు సమక్షంలో జరగాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఇది శుభ పరిణామం అని ఆయన అన్నారు రాజంపేట మండలం అత్తిరాల గుడి వద్ద నుండి కోటి 50 లక్షలతో రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరిగిందని అలాగే త్వరలో 8 కోట్ల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం అనేక అభివృద్ధి పనులు జగన్మోహన్ రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు రాజంపేట నియోజకవర్గంలోని టిడిపి నాయకులను కార్యకర్తలను గత ప్రభుత్వాలు అనేక కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేసిన అటువంటి వారిని పరామర్శించి తెలుగుదేశం పార్టీని కార్యకర్తలను సమన్వయపరిచి ముందుండి నడిపించిన ఘనత జగన్మోహన్ రాలేదని ప్రజలలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని ఆయన అన్నారు ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించడంలో ఐదు సంవత్సరాల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందని రైతులను ఆదుకోవాలని దృడ సంకల్పంతో శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా మోటార్లను పైప్ లైన్లను మరమ్మతులు చేయించి ఒంటిమిట్ట చెరువుకు నీటిని అందించి ఒంటిమిట్ట మండల ప్రజల రైతుల మననలు జగన్మోహన్ రాజు పొందారని అని అన్నారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు రాజా భోగం ఆ భగవంతుడు ఆయనకు సిద్ధించాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ శివ కుమార్,లాయర్ రామదాసు, ఆర్ బాలమనయ్య, అడ్వకేట్ నారాయణ, నరసింహులు, రఘురాం రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీహరి, ప్రసాద్,చాంద్ బాషా, మౌలాలి, మాజీ ఎంపిటిసి సుభాన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు సబ్సిడీ విత్తన శనగలను సద్వినియోగం చేసుకోండి

## -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి..



ప్రజాభూమి, వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు సబ్సిడీ విత్తన శనగలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక వ్యవసాయ కేంద్రం వద్ద వ్యవసాయ సహాయక సంచాలకులు ఎ.ప్రభాకర్ రెడ్డి,ఏ.ఓ వి.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్సిడీ విత్తన శనగల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు శనగలను పంపిణీ చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మండలానికి 3,300 క్వింటాల సబ్సిడీ విత్తన సెనగలు మంజూరు అయ్యాయని, శనగలు కావలసిన ప్రతి రైతు కుడా వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్లు మరియు విత్తన పంపిణీ సమయంలో రెండు సార్లు బయెమెట్రిక్ వేయలని తెలిపారు. అలాగే వేముల గ్రామంలో 300 క్వింటాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. అయితే రానున్న రెండు,మూడు రోజుల్లో తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులు శనగ విత్తనాలు తుఫాన్ అయిపోయిన తరువాత విత్తనం వేసుకోవాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి గొల్లల గూడూరులో విత్తన పంపిణీని పరిశీలించారు. ఈ కార్యక్రమములో వారితోపాటు కూటమి నాయ కులు, వేముల విహెచ్ఎ హారిక,ఎంపీఈఓ ఎలీసా,గొల్లల గూడూరు ఎంపీఈఓ నందిని,కొండయ్య, రైతులు ఉన్నారు.

# ఘనంగా జగన్మోహన్ రాజు పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన బీసీ నాయకుడు సుంకేసుల చౌడయ్య



ప్రజా భూమి ఒంటిమిట్ట: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్ మోహన్ రాజు పుట్టినరోజు వేడుకలు రాజంపేటలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట మండలం రాచపల్లి బీసీ నాయకులు సుంకేసుల చౌడయ్య హాజరై పూల బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా చౌడయ్య మాట్లాడుతూ జగన్ మోహన్ రాజు రాజంపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశారని గత వైసిపి ప్రభుత్వం లో ఒంటిమిట్ట చెరువుకు నీటిని అందించడంలో విఫలం చెందారని ఒంటిమిట్ట మండలంలో నీటి ఎద్దడితో అనేక ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు సోమశిల వెనుక జనాల నుండి శ్రీరామ ఎత్తిపోతల పథకం స్కీంను సొంత నిధులతో పునర్ ప్రారంభించి నీటిని అందించి రైతుల మండల ప్రజల మన్ననలు పొందారని చెరువుకు నీరు అందించిన ఘనత జగన్మోహన్ రాజుకే దక్కుతుందని అన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను ఆదుకునేందుకు ముందుండే నాయకుడి పుట్టినరోజు నాడు ఆయనను కలవడం ఎంతో సంతోషంగా ఉందని సుంకేసుల చౌడయ్య అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

## ప్రజాదర్బార్ లో ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పులి వెందులనియోజకవర్గం ప్రజలు,ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఆయననుకలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్య లను ఆయనకు నేరుగా వివరించారు. ఎమ్మెల్సీ వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. ప్రజా సమస్యలను అధికారులతో చర వాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబా టులో ఉంటానన్నారు. దీపావళికి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు అన్ని ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులుపాల్గొన్నారు.

## బాధితుల కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న కాచర్ల రమీజా, చందుల కోటి రెడ్డి, రామిరెడ్డి పురుషోత్తంరెడ్డి,సన శృతిలయ,ఉమ్మినేని గంగి నాయుడు, లింగాల వెంకట రంగారెడ్డి, సౌమ్య కృష్ణయ్య, పందిళ్ళపల్లి నిహాల్ రెడ్డి, కొమ్మ లక్ష్మీ దేవి, మేకల దితేంద్ర కుమార్ లు అనారోగ్యా నికి గురై వివిధ హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు పది లక్షల రూపాయల చెక్కులను మంజూరు చేయించడం జరిగింది. ఈ చెక్కులను సోమవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బాధిత కుటుంబసభ్యులకు ఆయన నివాసం లో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి సహాయ నిధి రావడానికి కృషి చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటిన కానిస్టేబుల్



లక్కిరెడ్డిపల్లి, ప్రజా భూమి లక్కిరెడ్డిపల్లి లో జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా కల్పలత ఫ్యాన్సీ స్టోర్ ప్రక్కన బండరాయి పైన గుర్తు తెలియని వ్యక్తి పడటంతో తలకు బలమైన గాయం అయి రక్తం తో తడిపోయి నడవలేని స్థితిలో ఉన్నటువంటి వ్యక్తిని మూడు రోడ్ల కూడలిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం అతని చూసి లేపి మానవతా దృక్పథం తో ఆటోలో చికిత్స కోసం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగినది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు కానిస్టేబుల్ సుబ్రమణ్యాన్ని అభినందించారు.

## వార్డులో సమస్యలను వెంటనే పరిష్కరించాలి - కౌన్సిలర్ విజయకుమార్

ప్రజాభూమి తాడిపత్రి



వార్డులోని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ విజయకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని నందలపాడు -1 సచివాలయంలో సోమవారం వార్డ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి సోమవారం వార్డ్ లోని సమస్యల గురించి సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించి వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే సత్వరం పరిస్కారం చేయడం జరుగుతున్నదని కౌన్సిలర్ విజయకుమార్ తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం వార్డ్ లో ఏఎన్ఎం, సానిటరీ సిబ్బంది కలిసి ఫ్రైడే -డ్రై డే కార్యక్రమం తప్పకుండ నిర్వహిస్తూ, డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలకుండా చూడాలని తెలిపారు. అలాగే ఏమినిటీస్ సెక్రటరీతో మాట్లాడుతూ వార్డ్ లో ఎక్కడైనా డ్రైనేజీ బ్లాక్ అయితే వెంటనే క్లీన్ చేపించాలన్నారు. వెల్ఫేర్ సెక్రటరీతో మాట్లాడుతూ రాబోవు రోజుల్లో వచ్చే ప్రభుత్వ స్కీములను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నారాయణ స్వామి, జీనత్ భాను, లక్ష్మి ప్రసన్న, సుధాకర్, శిల్ప, వెంకట రామయ్య పాల్గొన్నారు

## వసుంధర దేవిని కలసిన లేపాక్షి టిడిపి కన్వీనర్.

ప్రజా భూమి ,లేపాక్షి



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుందర దేవిని మండల కేంద్రమైన చిలమత్తూరులో లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ జయప్ప, టిడిపి నాయకులు ఆనంద్ కుమార్ ,సూర్య ప్రకాష్ ను కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్పలు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో వంద రోజులలోనే గ్రామీణ ప్రాంత అభివృద్ధి ప్రారంభమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రహదారి నిర్మాణపు పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది రూపాయల పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. నేడు బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి చిలమత్తూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రారంభించడానికి రావడం హర్షదాయకమన్నారు. అంతేకాక గతంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పలు పాఠశాలలకు కంప్యూటర్లు తదితర అభివృద్ధి పనులను చేపట్టడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు.

## బిజెపి లోకి చేరిన ఆదిమూర్తికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షి కి చెందిన ఈడిగ ఆదిమూర్తి ఇటీవల మంత్రి సత్య కుమార్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఆదిమూర్తి తాను కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని లేపాక్షి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పఠాన్ సద్రుద్దీన్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈడిగ ఆదిమూర్తి కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాల కాలం పని చేశానని ఆ అనుభవంతో భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారని తెలిపారు. అయితే ఆదిమూర్తి గత శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి హిందూపురం పర్యటనలో భాగంగా ప్రచారానికి వచ్చిన సమయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో ఈడిగ ఆదిమూర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నని చెప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుడిని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఆదిమూర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలోకి చేరినట్లు చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ వదిలినా తనకు కలలో కూడా కాంగ్రెస్ పార్టీ గుర్తుకు వస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పాత చిత్రాన్ని కాంగ్రెస్ కన్వీనర్ పఠాన్ సద్రుద్దీన్ కాల్ విలేకరులకు చూపించారు.

## పులమతిలో స్కౌట్ క్యాడెట్ల ర్యాలీ

### క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లు.



ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని పులమతి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధానోద్దేశాలను ప్లకార్డుల ద్వారా, నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షతన, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి నీరుగంటి గిరిధర్ నేతృత్వంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లేపాక్షి వీరభద్రాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ తండ్రి విజయ రావు మాట్లాడుతూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారన్నారు. క్రమశిక్షణాయతమైన జీవితాన్ని విద్యార్థి దశ నుండే అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. గౌడ్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లకు ఉన్నత చదువుల తర్వాత ఉన్నత ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా దేశ రక్షణ కోసం సైనికులకు ఇచ్చే శిక్షణను క్యాడెట్లకు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం స్కౌట్ అండ్ గైడ్ క్యాడెట్లకు క్యాంపు ఫైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థ నారాయణ, నాయకులు ప్రభాకర్, పిడి రామాంజనేయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వాహకులు పాల్గొన్నారు. క్యాంప్ నిర్వహిస్తున్న ఐదు రోజులపాటు లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో క్యాంపులో పాల్గొన్న వారికి ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటల భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## పోలీసు అమరుల స్ఫూర్తితో విధుల్లో పునరంకితమవుదాం

**అనంతపురం రేంజ్ డి.ఐ.జి. డాక్టర్ షిమోసి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్త పిలుపు**

**జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం**

**స్మృతి పరేడ్ నిర్వహణ, పోలీసు అమర వీరులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ప్రముఖుల ఘన నివాళులు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని అనంతపురం రేంజ్ డి.ఐ.జి. డాక్టర్ షిమోసి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీసు అధికారులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఉన్న పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ డి.ఐ.జి, ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. డిఐ జి మాట్లాడుతూ "విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నాము. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు కారుణ్య నియమాకాలు, అందాల్సిన బెన్ఫిట్స్ అందజేయడం జరుగుతోందని, ప్రజలకు, సమాజానికి సేవ చేయడానికి యూనిఫాం సర్వీస్ ఎంతగానో ఉపయోగ పడుతోందని , కానిస్టేబుల్ స్థాయి నుండీ ఐ.పి.ఎస్. అధికారుల వరకు ఉద్యోగంలో చేరే ముందు అందరూ ఒకే తరహా ప్రతిజ్ఞ చేస్తారని, ఆ ప్రతిజ్ఞ సారాంశానికి అనుగుణంగా విధుల్లో నిరంతరం ప్రజలు, సమాజం కోస పని చేద్దామని డి.ఐ.జి. పిలుపునిచ్చారు.

**పోలీసుల పాత్ర కీలకం : జిల్లా ఎస్పీ పి.జగదీష్**

మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు దళాల పాత్ర చాలా కీలకమైనదని, శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు తీవ్రవాదం, ఉగ్రవాదం, మత ఛందస్సవాదులు, అసాంఘిక శక్తుల నుండి సామాన్య ప్రజలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రాణాలను త్యాగం చేస్తూనే ఉన్నారని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అన్నారు. 1959వ సంవత్సరం అక్టోబర్ నెల 21వ తేదీన లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నుండి అమరులైన వారి జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని వివరించారు. విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేసి వారి ఆర్థిక, మానసిక పరిస్థితులను తెలుసుకుని పోలీసుశాఖ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయనున్నామని తెలిపారు. జిల్లాలో కూడా వివిధ కారణాలతో విధి నిర్వహణలో చనిపోయిన 12 మందిలో 09 మంది పోలీసులు, ముగ్గురు హెూంగార్డులు ఉన్నారని ఎస్పీ వివరించారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పిస్తున్నాను. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని కోరుతున్నామని ఎస్పీ కోరారు.

**పోలీసు లేని సమాజాన్ని ఊహించుకోలేము : జిల్లా జడ్జి జి.శ్రీనివాస్**

శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి పోలీసులు లేని సమాజంలో ఊహించుకోలేమని జిల్లా జడ్జి జి శ్రీనివాస్ అన్నారు. ' సమాజం, ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు పని చేస్తూ ప్రాణాలు సైతం ఫణంగా పెడుతున్న పోలీసులకు ఇచ్చే పరిహారం రెట్టింపు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

**శాంతిభద్రతలే ప్రధాన కర్తవ్యం : జిల్లా కలెక్టర్**


పోలీసు సేవలు మరువలేనివి. ఏమిచ్చినా రుణం తీర్చుకోలేనివి. పోలీసుశాఖ క్రమశిక్షణకు మారు పేరు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపడం... ప్రజల శ్రేయస్సు కోసం సేవలు అందిస్తుండటం ముదావహం అన్ని జిల్లా కలెక్టర్డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. అలాగే, కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి... మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని డి.ఐ.జి, ఎస్పీలు పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. అనంతరం గత ఏడాది రోడ్డు ప్రమాదాలు, తదితర కారణాలతో చనిపోయిన 12 మంది పోలీసులు, హెూంగార్డుల కుటుంబాలకు కలిపి మొత్తం రూ. 1.05 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఈ.బి.దేవి, డీఎస్పీలు, ఆర్ ఐ లు లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, డిపిఓ, ఎస్పీ సీసీ సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు, ఆర్ ఎస్ ఐలు, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం నాయకులు, అమర పోలీసుల కుటుంబాలు,పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా?

**- నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అత్యాచార ఘటనలు- రెడ్‌బుక్ రాజ్యాగంతో అదుపుతప్పిన లా అండ్ ఆర్డర్**

**- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అత్యాచార ఘటనలు జరుగుతున్నాయని, అసలు ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా? అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం తన స్వగృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీఎం చంద్రబాబు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. నాలుగు నెలల వ్యవధిలో ఏకంగా 74 మంది చిన్నారులు, మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. సాక్షాత్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురంలో ఓ బాలికపై అత్యాచార ఘటన జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణగా దిశ యాప్ తీసుకొచ్చామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర హెూంమంత్రిగా ఉన్న వ్యక్తి ఓ మహిళ అని, ఎటుచూసినా మహిళలు, చిన్నారులపై అత్యాచార ఘటనలు జరుగుతుంటే ఆమె ఏం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలలుగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతుండడం వల్లే రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందన్నారు. పోలీస్ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేస్తున్నారని, ప్రతిపక్షాలను అణగదొక్కడానికి మాత్రమే పోలీసులు పని చేస్తున్నారని విమర్శించారు. హిందూపురంలో దసరా పండుగకు ముందు రోజు అత్తాకోడళ్లపై అత్యాచారం చేశారని, బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించారని అన్నారు. నంద్యాల జిల్లా మచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక మృతదేహం ఇప్పటికీ దొరకలేదని గుర్తు చేశారు. ఆడపిల్లల మాన, ప్రాణాల రక్షణలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

## "అనంత" వ్యాఖ్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




మాజీ ఎమ్మెల్యే, అనంతపురం నియోజకవర్గవైసీపీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి వ్యాఖ్యలపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత వైసీపీ నాయకులకు లేదని ఎంఎల్ఏ అన్నారు. హంద్రీనీవా కాలువను 1800 క్యూసెక్కుల నుంచి 3500 క్యూసెక్కులకు పెంచుతున్నామని అన్నారు. మీరు రైతులకు పెట్టిన బకాయిల్లో రూ.1400 కోట్లు మేము చెల్లించామన్నారు.కనీసం మీరు ఒక ఎకరానికైనా డ్రిప్పు ఇచ్చారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. డ్రిప్ కంపెనీలకు ఉన్న బకాయిలు కూడా చెల్లించలేకపోయారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తరువాతనే రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లోనే ఎన్నో హామీలు నెరవేర్చామని అన్నారు. ఇంకా చాలా సమయం ఉంది.. కచ్చితంగా ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తాం అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ, తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే మొదట ఆలోచించింది రైతుల గురించి ఏమని, చంద్రబాబు ఎప్పటికీ రైతు పక్షపాతేనని, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ముందుంటారని అన్నారు.

## జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలకు పురం విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీలకు హిందూపురం విద్యార్థులు ఎంపికైనట్లు శిక్షకులు చరణ్ రాజ్, ఉసామా ఖాన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నవంబర్ 18 నుంచి 20 వరకు ఉత్తరాఖండ్ హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి గ్రాప్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. తమ కేంద్రంలో శిక్షణ పొందిన హితేష్ శ్రీ చరణ్, సయ్యద్, యాహియా, నందకిషోర్ , అర్షద్ , కె.ఎం. ఉసామా ఖాన్ , కిషన్ సింగ్ రాజ్ పుత్ అనే 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వారు తెలిపారు. హిందూపురం పట్టణానికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## చౌడేశ్వరి అమ్మవారి గుడిలో దొంగతనం

ప్రజాభూమి,పుట్లూరు

పుట్లూరు మండలం నారాయణరెడ్డి పల్లి గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి గుడిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గుడి తలుపులు పగలగొట్టి దొంగతనం చేయడం జరిగింది. గుడిలో ఉన్న రూ. 10,000 నగదు మరియు రెండు జతల ఇత్తడి దీపాలను దొంగిలించారు ఈ మొత్తం దొంగ తనం విలువ సుమారు రూ. 18,000 వరకు ఉంటుందని అంచనా. గుడి పూజారి నారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు పుట్లూరు ASI రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అత్య వసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.

## గ్రామ సభలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన సిపిఐ నాయకులు.

ప్రజాభూమి ,పుట్లూరు.

పుట్లూరు మండలంలోని అరకటి వేముల గ్రామం నందు సోమవారం గ్రామసభ నిర్వహించడం ఈ గ్రామసభ నందు మండల సిపిఐ పార్టీ కార్యదర్శి డి, పెద్దయ్య వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు రీ సర్వే రద్దు చేస్తున్నామని చెప్పారు. మరి రీ సర్వే రద్దు చేస్తున్నారా లేక కొనసాగిస్తున్నారా? ప్రజలకు తెలియజేయాలి. అలాగే పుట్లూరు మండలంలోని అరకటవేముల గ్రామం నందు 1999 సంవత్సరంలో భూములేని నిరుపేదలైన దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రైతుల వద్ద భూమిని కొనుగోలు చేసి ఒక్కొక్క రైతుకి రెండు ఎకరాల 13 సెంట్లు చొప్పున సర్వే నెంబర్ 286-4, 285%ూ/4, 293ూ%, సర్వే నెంబర్లలో ప్రభుత్వం ఇచ్చే రెవెన్యూ రికార్డులలో ఎక్కించడం జరిగినది. సర్వేలో 293 %ూ%,లో5,24 , ఎకరాల భూమి ఒక్కొక్క రైతుకి 38 సెంట్లు చొప్పున 14 మందికి రైతులకు పాత పాస్ పుస్తకాలలో ఉండేది . ఇప్పుడు గత ప్రభుత్వంలో జగనన్న భూ సురక్ష పేరుతో రీ సర్వే చేయడం జరిగినది.ఆ సర్వేలో 293 %ూ%, లో ఉన్న 5 ఎకరాల 24 సెంట్లు భూమిని 14 మంది రైతులకు ఉమ్మడిగా రెవెన్యూ రికార్డులలో చేర్చడం జరిగినది. కావున ఆ 14 మందికి చెందిన 5,24, ఎకరాల భూమిని రైతులకు ఎవరి భూమి వారికి సర్వే చేసి కొలతలు చూపించాలని రైతుల తరపున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలోచేతి వృత్తిదారుల మండల అధ్యక్షులు సి, ఓబులపతి, రైతులు ,బి, వెంకటనారాయణ, ఎం, తిరుపాలు, గంగరాజు, పెద్ద కొండయ్య, రొత్నమ్మ . చిన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677